


మా కలం - సామాన్యుడి బలం

# స్వర్ణసాగరం

జాతీయ తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ తెలంగాణ | సంపుటి : 6 | సంచిక : 02 | పేజీలు : 12 | ఎడిటర్ : డా.దామా విజయ్ కుమార్ | ఆదివారం 2 ఫిబ్రవరి 2025 | వెల : 2-00



# సంక్షేమానికే పెద్దపీట

## పేదలు, యువత, అన్నదాతలే టార్గెట్

## రూ. 50,65,345 కోట్లలో కేంద్ర బడ్జెట్

పేదలు, యువత, రైతులు, మహిళల పురోభివద్ధే లక్ష్యంగా కేంద్రం 2025-26 బడ్జెట్‌ను పార్లమెంటు ముందు ఉంచింది. వికసిత్ భారత్ దిశగా సంస్కరణలు కొనసాగిస్తామని చెబుతూనే సంక్షేమానికి పెద్దపీట వేసింది. ఎవరూ ఊహించని విధంగా చరిత్రలో తొలిసారి వేతన జీవులకు 12 లక్షల వరకూ ఆదాయ పన్ను మినహాయింపులు కల్పించింది. మొత్తం రూ.50,65,345 కోట్లతో నూతన బడ్జెట్‌ను ప్రతిపాదించింది.



### మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుంది

కేంద్ర బడ్జెట్‌లో 12 లక్షల రూపాయల్లోపు వార్షిక ఆదాయస్తులకు ఆదాయపు పన్ను మినహాయింపు ఇవ్వడం మధ్యతరగతి వర్గానికి భారీ ఊరటనిస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. 2025-26ఆర్థిక సంవత్సరం కోసం ప్రవేశపెట్టిన ఈ బడ్జెట్, ప్రజల బడ్జెట్, సంస్కరణల బడ్జెట్ అని మోదీ వ్యాఖ్యానించారు. ప్రతీ భారతీయుడి కలలను నెరవేర్చే ఈ పద్దు.. 140 కోట్లమంది ప్రజల ఆకాంక్షలను ప్రతిబింబిస్తోందన్నారు. ప్రతీసారి బడ్జెట్ ప్రభుత్వ కోషాగారాన్ని నింపడంపై దృష్టిసారిస్తే.. ఈసారి పద్దు మాత్రం ప్రజల జేబులను నింపడానికి, తద్వారా వారి పొదుపును పెంచడానికి ఉద్దేశించిందని మోదీ వివరించారు.

- ఆదాయపు పన్ను చెల్లింపుదారులకు గుడ్‌న్యూస్
- కొత్త పన్ను విధానంలో రూ.12 లక్షల వరకు పన్ను సున్నా
- వృద్ధులకు వడ్డీపై టీసీఎస్ ఊరట
- 36 ఔషధాలకు బేసిక్ కస్టమ్స్ డ్యూటీ తొలగింపు
- బీమా రంగంలో ఎఫ్‌డీఐ 100 శాతానికి పెంపు
- వచ్చే వారం ఇన్‌కమ్ ట్యాక్స్ బిల్లు
- గిగ్ వర్కర్లకు ఆరోగ్య బీమా
- కిసాన్ క్రెడిట్ కార్డుల పరిమితి రూ.3 లక్షల నుంచి రూ.5 లక్షలకు పెంపు

2

- వ్యవసాయ రంగానికి అన్ని రకాలుగా అండగా ఉంటున్నాం
- విత్తనం నుంచి మార్కెట్ వరకు అన్నిరకాల మార్పులకు శ్రీకారం చుట్టాం
- పెట్టుబడిసాయం, రుణాలు, కొత్త వంగడాల సృష్టి.. ఇలా అనేక రకాలుగా రైతుకు మద్దతు ఇస్తున్నాం
- చిన్న, సన్నకారు రైతులకు బ్యాంకుల ద్వారా రుణ సదుపాయాన్ని మరింత మెరుగుపరిచాం



## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది

- ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉంది
- ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నది
- కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నది
- కేంద్ర బడ్జెట్‌పై రాహుల్‌గాంధీ విమర్శ

# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

- అన్నమయ్య జిల్లాలో సీఎం చంద్రబాబు పర్యటన
- మోటకట్ల గ్రామంలో పెన్షన్ల పంపిణీ
- పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన
- ఐటీ ఉద్యోగులు, ప్రజలతో చంద్రబాబు ముఖాముఖి
- హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది



స్వర్ణసాగరం అన్నమయ్య

అన్నమయ్య జిల్లా రాయచోటి నియోజకవర్గం, సంబేపల్లి మండలం మోటకట్లలో ఎన్టీఆర్ పెన్షన్ కార్యక్రమంలో ముఖ్య మంత్రి పాల్గొన్నారు. లబ్ధిదారుల నివాసానికి వెళ్లిన సీఎం చంద్ర బాబు వారికి స్వయంగా పెన్షన్ అందించారు. అంతకముందు సంబేపల్లిలో ఎన్టీఆర్ విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం మోటకట్లలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. పెన్షన్ దారులు, ఐటీ ఉద్యోగులు, వివిధ వర్గాల ప్రజలతో ముఖాముఖి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. నాలెడ్జ్ పెంచుకుని కష్టపడి పనిచేస్తే ఆకాశమే హద్దుగా ఎదగవచ్చు. నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు. ఒకప్పుడు నేను ఐటీని ప్రమోట్ చేశాను. అప్పుడు ఎవరికీ - మిగతా3లో

# వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్

- పవన్ కల్యాణ్ ఇంట్రస్టింగ్ కామెంట్స్
- రైతులు, మహిళలు, మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారు
- రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుంది
- రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోంది



స్వర్ణసాగరం అమరావతి

2047 నాటికి అభివృద్ధి చెందిన దేశాల చెంతన మన దేశాన్ని నిలపడానికి వికసిత్ భారత్ విజన్‌ను ప్రధానమంత్రి నరేంద్రమోదీ ప్రకటించారని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరం బడ్జెట్ మన దేశాన్ని వికసిత్ భారత్ వైపు నడిపించేలా ఉందని అన్నారు. రాజకీయ అవసరాల కంటే దేశ ప్రజలే ముఖ్యమనే కేంద్ర ప్రభుత్వ సమున్నత దృక్పథం కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో కనిపించిందని తెలిపారు. సోషల్ మీడియా ఎక్స్ వేదికగా 2025-26 బడ్జెట్‌పై పవన్ కల్యాణ్ స్పందించారు. రైతులు, మహిళలు, - మిగతా3లో




## అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

- నిర్మలమ్మపై కేంద్ర మంత్రులు, సీఎంల ప్రశంస
- మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా
- స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్
- ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి
- అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్

# జగన్ ప్రజల్లోకి వస్తారు

- పార్టీ బలోపేతానికి అందరూ కృషి చేయాలి
- ఏపీలో కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధం
- ప్రజా సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి పిలుపు
- ప్రజలను కూటమి ప్రభుత్వం మోసం చేస్తోందని విమర్శ
- కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను జగన్ కొనసాగించారని ప్రశంస

స్వర్ణసాగరం అమరావతి



వైసీపీని బలోపేతం చేసేందుకు ప్రతి ఒక్క వైసీపీ నేత, కార్యకర్త కృషి చేయాలని మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. అన్ని వర్గాలతో కలిసి ముందుకు సాగాలని చెప్పారు. పార్టీ గురించి భయపడాల్సిన అవసరం లేదని... ప్రతిపక్షంలో ఉన్నామని నిరాశ చెందవద్దని... మనకు 46 శాతం ఓటింగ్ వచ్చిందని అన్నారు. త్వరలోనే జగన్ ప్రజల్లోకి వస్తారని చెప్పారు. రాష్ట్ర ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా మీనమేషాలు లెక్క పెడుతున్న కూటమి ప్రభుత్వాన్ని తరిమి కొట్టేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని ఏపీ

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్

- 8 మంది మావోయిస్టులు హతం
- ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం
- ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ



# వారిపై పోస్టులు పెట్టారో జాగ్రత్త..



- వైసీపీకి అనిత హెచ్చరిక
- ఒక వ్యక్తి కొడితే గ్యాంగ్ రేప్ అని వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారం చేశారు
- మహిళలతో గంట, అరగంట అన్నవారు వైసీపీలో మంత్రులు అయ్యారని వ్యాఖ్యలు
- నిజం తెలుసుకోకుండా ట్విట్టర్, సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడితే వెంటనే అరెస్టులు ఉంటాయి

అమరావతి

వైసీపీ నేతలు మహిళలు అనే సంగతి మర్చిపోయి బాధిత మహిళ కుటుంబాన్ని అవమానపరుస్తున్నారని హోంమంత్రి వంగలపూడి అనిత ఆగ్రహం వ్యక్తం చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. - మిగతా3లో

మా దళం - సామాన్యుడి బలం
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక
RNI No : APTEL/2020/15906



# సంక్షేమానికే పెద్దపీట

**న్యూఢిల్లీ :** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ 2025-26 ఆర్థిక సంవత్సరానికి గానూ మొత్తంగా రూ. 50,65,345 కోట్ల కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. మొత్తం రెవెన్యూ వసూళ్లను రూ. 34,20,409 కోట్లుగా అంచనా వేశారు. మూలధన వసూళ్లలో రూ. 16,44,936 కోట్లుగా ఉండబోతున్నట్లు తెలిపారు. 2025-26 బడ్జెట్‌లో అత్యధికంగా రక్షణ రంగానికి నిధులు కేటాయించారు. ఆ తర్వాత గ్రామీణాభివృద్ధికి నిధులు కేటాయించారు. శాస్త్ర, సాంకేతిక రంగానికి రూ. 55 వేల కోట్లు కేటాయించినట్లు నిర్మలా సీతారామన్ ప్రకటించారు.

కేంద్ర ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంట్‌లో బడ్జెట్ ప్రవేశ పెట్టడం ఇది 8వ సారి. తద్వారా ఎక్కువసార్లు బడ్జెట్ ప్రవేశపెట్టిన మహిళా మంత్రిగా అరుదైన ఘనత సాధించారు. 'ఈ బడ్జెట్‌లో ప్రతిపాదించిన అభివృద్ధి చర్యలు పది విస్తృత రంగాల్లో ఉన్నాయి. పేదలు, యువత, అన్నదాత, మహిళలపై దృష్టిపెట్టినట్లు నిర్మలా సీతారామన్ తెలిపారు. 'వ్యవసాయ అభివృద్ధి, దిగుబడి పెంపు, గ్రామాల్లో నిర్మాణాత్మక అభివృద్ధి, సమగ్రాభివృద్ధి పథంలోకి అందరినీ కలుపుకుని వెళ్లడం, మేకిన్ ఇండియాలో భాగంగా ఉత్పత్తి పెంపు, ఎమ్ఎస్ఎమ్ఇలకు మద్దతు, ఉద్యోగాలు కల్పించే అభివృద్ధి, ప్రజా ఆర్థిక వ్యవస్థ, ఆవిష్కరణల రంగంలో పెట్టుబడులు, ఇంధన సరఫరా పరిరక్షణ, ఎగుమతులకు ప్రోత్సాహం, ఆవిష్కరణలు పెంచి పోషించడం ఇందులో భాగం. ఈ అభివృద్ధి యాత్రలో వ్యవసాయం, ఎమ్ఎస్ఎమ్ఈ, పెట్టుబడులు, ఎగుమతులు మన శక్తివంతమైన ఇంజన్లు' అని ఆర్థిక మంత్రి పేర్కొన్నారు.

**బడ్జెట్ 2025 సమగ్ర స్వరూపం**

రెవెన్యూ వసూళ్లు రూ. 34,20,409 కోట్లు
పన్ను వసూళ్లు రూ. 28,37,409 కోట్లు
పన్నేతర వసూళ్లు రూ. 5,83,000 కోట్లు
మూలధనం వసూళ్లు రూ. 16,44,936 కోట్లు
రుణాల రికవరీ రూ. 29 వేల కోట్లు
ఇతర వసూళ్లు రూ. 47 వేల కోట్లు
అప్పులు, ఇతర వసూళ్లు రూ. 15,68,936 కోట్లు




మొత్తం ఆదాయం రూ. 50,65,345 కోట్లు
మొత్తం వ్యయం రూ. 50,65,345 కోట్లు
రెవెన్యూ ఖాతా రూ. 39,44,255 కోట్లు
వడ్డీ చెల్లింపులు రూ. 12,76,338 కోట్లు
మూలధన ఆస్తుల కోసం కేటాయించిన గ్రాంట్లు రూ. 4,27,192 కోట్లు
మూలధన ఖాతా రూ. 11,21,090 కోట్లు
వాస్తవ మూలధన వ్యయం రూ. 15,48,282 కోట్లు
రెవెన్యూ లోటు రూ. 5,23,846 కోట్లు
నికర రెవెన్యూ లోటు రూ. 96,654 కోట్లు
ద్రవ్య లోటు రూ. 15,68,936 కోట్లు
ప్రాథమిక లోటు రూ. 2,92,598 కోట్లు

**బడ్జెట్ కేటాయింపులు ఇలా..**

రక్షణ రంగం %-% రూ. 4,91,732 కోట్లు
గ్రామీణాభివృద్ధి %-% రూ. 2,66,817 కోట్లు
హెూం శాఖ %-% రూ. 2,33,211 కోట్లు
వ్యవసాయ, అనుబంధ రంగాలు %-% రూ. 1,71,437 కోట్లు
విద్యారంగం %-% రూ. 1,28,650 కోట్లు
ఆరోగ్య రంగం %-% రూ. 98,311 కోట్లు
పట్టణాభివృద్ధి రూ. 96,777 కోట్లు
ఐటీ, టెలికాం %-% రూ. 95,298 కోట్లు
ఇంధన రంగం %-% రూ. 81,174 కోట్లు
వాణిజ్యం, పారిశ్రామిక రంగాలు %-% రూ. 65,553 కోట్లు
సామాజిక, సంక్షేమ రంగం %-% రూ. 60,052 కోట్లు
శాస్త్ర, సాంకేతిక రంగం %-% రూ. 55,679 కోట్లు

# అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్

**న్యూఢిల్లీ:** కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ పార్లమెంటులో ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్ 2025పై పలువురు కేంద్ర మంత్రులు, ముఖ్యమంత్రులు ప్రశంసలు కురిపించారు. ఇది విజనరీ బడ్జెట్ అని, అందర్నీ కలుపుకొని వెళ్లే బడ్జెట్ అని అభివర్ణించారు. వరుసగా ఎనిమిదో సారి బడ్జెట్‌ను ప్రవేశపెట్టిన నిర్మలా సీతారామన్‌కు కేంద్ర హెూం మంత్రి అమిత్‌షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్, హైవేస్ మంత్రి నితిన్ గడ్కరి, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ తదితరులు అభినందనలు తెలిపారు.

**మోదీ ప్రభుత్వ విజన్‌కు బ్లూప్రింట్: అమిత్‌షా**

కేంద్ర బడ్జెట్‌పై అమిత్‌షా సోషల్ మీడియాలో ప్రధానమంత్రి మోదీ, ఆర్థిక మంత్రిని అభినందించారు. "ప్రతి రంగంలోనూ అభివృద్ధి చెందుతున్న, బెస్ట్ ఇండియా నిర్మాణం దిశగా మోదీ ప్రభుత్వ విజన్‌కు బడ్జెట్ 2025 ఒక బ్లూప్రింట్. రైతులు, పేదలు, మధ్యతరగతి ప్రజలు, మహిళలు, బాలల విద్య, న్యూట్రీషియన్ అండ్ హెల్త్ నుంచి స్టార్టప్, ఇన్నొవేషన్ వరకూ ప్రతి రంగంపైన బడ్జెట్‌లో దృష్టి సారించారు" అని అమిత్‌షా అన్నారు. మధ్యతరగతి వర్గం ఎప్పుడూ మోదీ హృదయంలో ఉంటారని, 12 లక్షల ఆదాయం వరకూ జీరో టాక్స్ వల్ల మధ్యతరగతి వర్గానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని, లబ్దిదారులందరికీ ఈ సందర్భంగా అభినందలు తెలుపుతున్నానని అన్నారు.

**స్వయంసమృద్ధి భారత్‌కు చేయూత: శివరాజ్**

బీజేపీ 3.0 బడ్జెట్‌పై శివరాజ్ సింగ్ చౌహాన్ సంతోషం వ్యక్తం చేశారు. "స్వయం సమృద్ధి భారత్ నిర్మాణానికి ఈ బడ్జెట్ దోహదపడుతుంది. అభివృద్ధి భారత్ నిర్మాణాన్ని సాధించడానికి అవసరమైన పట్టుదల, గట్టి నమ్మకం బడ్జెట్‌లో కనిపించింది. బడ్జెట్‌లో వ్యవసాయం, రైతుల సంక్షేమానికి పెద్దపీట వేశారు. మధ్యతరగతి వర్గానికి భారీ గిఫ్ట్ ఇచ్చారు. ఆదాయం పన్ను పరిమితి రూ.12 లక్షలకు పెంచుతారని ఏ ఒక్కరూ ఊహించలేదు" అని అన్నారు. అన్నిరంగాల అభివృద్ధిపై బడ్జెట్ దృష్టి సారించిందన్నారు. ప్రజాసంక్షేమం, మానవతా దృక్పథంతో బడ్జెట్ రూపొందించినందుకు ప్రధాన మంత్రి మోదీ, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేసుకుంటున్నానని అన్నారు.



ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్: గడ్కరి

ఇన్నొవేషన్, ఇన్‌క్లూజన్, ఇన్వెస్ట్‌మెంట్ సహా సంస్కరణలు, యువనాయకత్వం, కమ్యూనిటీ పార్టిసిపేషన్, మహిళా సాధికారత, కేంద్ర రాష్ట్ర సమన్వయంతో అభివృద్ధికి బడ్జెట్ పట్టం కట్టిందని నితిన్ గడ్కరి అభినందించారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించడం, డిజిటల్ విస్తరమ, మౌలిక సదుపాయలతో సంపద వృద్ధి పెరుగుతుందన్నారు.

**అభివృద్ధి భారత్ దిశగా: రాజ్‌నాథ్ సింగ్**


అభివృద్ధి భారత్ దిశగా ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కలల సాకరం దిశగా రూపొందించిన అద్భుతమైన బడ్జెట్ ఇదని రాజ్‌నాథ్ సింగ్ ప్రశంసించారు. యువత, పేదలు, రైతులు, మహిళలతో పాటు సమాజంలోని అన్ని వర్గాల అభ్యున్నతికి బడ్జెట్ దోహదపడుతుందన్నారు. కాగా, బీజేపీ కేంద్రంలో వరుసగా మూడోసారి ప్రవేశపెట్టిన బడ్జెట్ దేశంలోని పేదలు, యువకులు, రైతులకు లబ్ధి చేకూర్చడమే కాకుండా, మహిళా సాధికారణ, యువతకు ఉద్యోగావకాశాలు కల్పనకు దోపదపడుతుందని హర్యానా సీఎం నయబ్ సింగ్ సైనీ అన్నారు.కిసాన్ క్రెడిట్ కార్డ్ పరిమితి రూ.5 లక్షలకు పెంచడం వల్ల తమ (హర్యానా) రైతులకు ప్రయోజనం చేకూరుతుందన్నారు.

కాగా, ఇది గొప్ప బడ్జెట్ అని, ముఖ్యంగా మధ్యతరగతి వారికి ఎంతో ప్రయోజనం చేకూరే బడ్జెట్అని మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవిస్ ప్రశంసించారు. రూ.12 లక్షల వరకూ పన్ను మినహాయింపు భారతదేశ ఆర్థిక వ్యవస్థలో మైలురాయని అన్నారు. వ్యవసహాయం రంగంలోనూ పలు స్కీమ్‌లు ప్రవేశపెట్టారని, ఇది పాథ్‌బ్రేకింగ్ బడ్జెట్ అని కొనియాడారు.

# తాజా బడ్జెట్‌లో మాల్దీవులకు పెరిగిన కేటాయింపులు

ఈసారి కేంద్ర బడ్జెట్‌లో భారత్ మాల్దీవులకు అందించే ఆర్థిక సాయాన్ని భారీగా పెంచింది. గతంలో పోలిస్తే ఈసారి మాల్దీవులకు అభివృద్ధి కోసం అందించే ఆర్థిక సాయాన్ని మోదీ ప్రభుత్వం ఏకంగా 28 శాతం మేర పెంచింది. గతేడాది ఇరు దేశాల మధ్య తీవ్ర దౌత్య ఉద్రిక్తతలు పొడచూపిన నేపథ్యంలో తాజా కేటాయింపులు ఆసక్తికరంగా మారాయి. ఉద్రికత్తల నడమ భారత్ అప్పట్లో మాల్దీవులకు అందించే నిధుల్లో కోత విధించింది. తదనంతరం, పరిస్థితులు సర్దుమణిగాయనేందుకు సూచనగా మాల్దీవుల అధ్యక్షుడు మొహమ్మద్ ముయిజ్జు మోదీ ప్రమాణస్వీకారానికి కూడా హాజరయ్యారు. దీనికి బలం చేకూర్చేలా భారత్ మార్లదీవులకు ఇచ్చే ఆర్థికసాయాన్ని మునుపెన్నడూ చూడని స్థాయిలో పెంచింది

బడ్జెట్ వివరాల ప్రకారం, ఈమారు మాల్దీవుల అభివృద్ధి కోసం ప్రభుత్వం 600 కోట్లు కేటాయించింది. ఇక గతేడాది మోదీ ప్రధానిగా ప్రమాణస్వీకారం చేసిన తరువాత ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ప్రభుత్వం కేవలం 470 కోట్లే కేటాయించింది. ఇక ఎన్నికల నాటి మధ్యంతర బడ్జెట్‌లో ప్రభుత్వం రూ.600 కోట్లు కేటాయించడం గమనార్హం.



ప్రధాని మోదీ లక్షద్వీప సందర్శన తరువాత మాల్దీవులు అవాకులు చవాకులు పేలిన విషయం తెలిసిందే. తమ పర్యాటకులను భారత్ తన వైపు ఆకర్షించే క్రమంలో తీసుకున్న చర్య మోదీ పర్యటన అని భావించిన మాల్దీవుల నాయకులు అనవసర వ్యాఖ్యలు చేసి దౌత్య వివాదాన్ని రేకెత్తించారు. ఆ తరువాత ఇండియా వ్యతిరేక ప్రచారంతో గద్దెనెక్కిన ముయిజ్జు క్రమంగా భారత్‌తో సఖ్యత పెంచుకున్నారు.

ఇక పొరుగు దేశాలపై ప్రత్యేక దృష్టి పెట్టిన మోదీ ప్రభుత్వం ఈసారి బడ్జెట్‌లో భూటాన్‌కు అత్యధికంగా రూ.2150 కోట్ల నిధులను కేటాయించింది. నేపాల్‌కు రూ.700 కోట్లు కేటాయించింది. ఈ జాబితాలో మూడో స్థానంలో ఉన్న మాల్దీవులకు రూ.600 కోట్లు, మారిషస్‌కు రూ.500 కోట్లు ప్రకటించారు.

## ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం : మాయావతి



ఇవాళ పార్లమెంట్‌లో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై బీఎస్పీ అధ్యక్షురాలు మాయవతి విమర్శలు గుప్పించారు. ఈ బడ్జెట్‌లో ప్రజా సమస్యల కంటే రాజకీయాలకే అధిక ప్రాధాన్యం ఇచ్చారని విమర్శించారు. ఈ మేరకు మాయవతి తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. దేశం అధిక జనాభా, ద్రవ్యోల్బణం, పేదరికం, నిరుద్యోగం రోడ్లు, తాగునీరు , విద్య , వైద్యం లాంటి కనీస సదుపాయాల కొరత తదితర సమస్యలను ఎదుర్కొంటున్నదని, కేంద్ర బడ్జెట్‌లో ఇవేవీ ప్రస్తావనకు రాకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఏండ్ల కొద్ది కాంగ్రెస్ ప్రభుత్వాలు అనుసరించిన విధానాన్నే ఇప్పుడు బీజేపీ ప్రభుత్వాలు అనుసరిస్తూ వస్తున్నాయని మాయావతి మండిపడ్డారు. ప్రభుత్వాలు ప్రజా సమస్యలను పక్కనపెట్టి రాజకీయ ప్రయోజనాల కోసం పనిచేస్తే సామాన్య ప్రజలకు మేలు జరగదని అభిప్రాయపడ్డారు. ప్రభుత్వాలు రాజకీయ ప్రయోజనాలు చూసుకుంటే ప్రజా సమస్యలకు పరిష్కారం లభించదని వ్యాఖ్యానించారు. బీజేపీ 'డెవలప్డ్ ఇండియా' విజన్‌లో బహుజనులను కూడా కలుపుకుపోవాలని ఆమె చురకవేశారు.

## మళ్లీ భారీగా ఎన్‌కౌంటర్



**రాయ్‌పూర్, ఫిబ్రవరి 01:** ఛత్తీస్‌గఢ్‌లో మళ్లీ ఎన్‌కౌంటర్ చోటు చేసుకొంది. బీజాపూర్ జిల్లాలోని గంగలూరు పోలీస్ స్టేషన్ పరిధిలో మావోయిస్టులు, భద్రతా దళాలకు మధ్య జరిగిన ఎదురు కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు హతమయ్యారు. అయితే మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశముందని భద్రతా దళాలు వెల్లడించాయి. మరోవైపు మావోయిస్టుల కోసం భద్రతా దళాలు చేపట్టిన కూబింగ్ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోంది. గంగలూరు పోలీస్ స్టేషన్ పరధిలో మావోయిస్టులు సమావేశమయ్యారంటూ భద్రతా దళాలకు శనివారం ఉదయం సమాచారం అందింది. దీంతో ఆ ప్రాంతానికి చేరుకొన్న భద్రత దళాలు కూంబింగ్ చేపట్టాయి. ఆ క్రమంలో వారికి మావోయిస్టులు ఎదురు పడ్డారు. దీంతో వారు.. భద్రతా దళాలపై కాల్పులకు తెగబడ్డారు. ఆ వెంటనే భద్రతా దళాలు స్పందించి.. ఎదురు కాల్పులకు దిగాయి. దీంతో ఇరువైపులా హెూరా హెూరీ కాల్పులు జరిగాయి. ఈ కాల్పుల్లో 8 మంది మావోయిస్టులు మృతి చెందారు. ఈ సంఖ్య మరింత పెరిగవచ్చని భద్రతా దళాలు స్పష్టం చేస్తున్నాయి.

ఛత్తీస్‌గఢ్‌లో ఇప్పటికే పలు ఎన్‌కౌంటర్లు చోటు చేసుకున్నాయి. ఆ యా ఎన్‌కౌంటర్లలో భారీగా మావోయిస్టులు మరణించిన విషయం విధితమే. 2026, మార్చి మాసాంతానికి దేశంలో మావోయిస్టులను నిర్మూలిస్తామంటూ కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇప్పటికే స్పష్టమైన ప్రకటన చేశారు. దేశంలోని వివిధ రాష్ట్రాల్లో ఇప్పటికే దాదాపుగా మావోయిస్టులు తుడుచు పెట్టుకు పోయారు. ఛత్తీస్‌గఢ్‌లోని దండకారణ్యంలో మాత్రం వారి జాడ ఇంకా ఉంది. దీంతో ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు కేంద్రం వ్యూహాత్మకంగా ముందుకు వెళ్తోంది. అందులోభాగంగా మావోయిస్టులు లొంగి పోయి జన జీవన స్రవంతిలో కలవాలని పిలుపు నిచ్చిన సంగతి తెలిసిందే.

ఇక కేంద్రం హెూం శాఖ మంత్రి అమిత్ షా ఇటీవల ఛత్తీస్‌గఢ్‌లో రెండు రోజులు పర్యటించారు. ఈ సందర్భంగా మావోయిస్టుల బాధిత కుటుంబాలతో సమావేశమయ్యారు. మహారాష్ట్రలోని గడ్చిరోలి పోలీస్ స్టేషన్‌లో సీఎం దేవేంద్ర ఫడణవీస్ సమక్షంలో పలువురు మావోయిస్టులు లొంగిపోయారు. ఇటీవల ఛత్తీస్‌గఢ్- ఒడిశా సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో సీనియర్ మావోయిస్టు చలపతి మరణించారు. ఆయనపై రూ. కోటి రివార్డు ఉన్న సంగతి తెలిసిందే. ఛత్తీస్‌గఢ్‌లో మావోయిస్టుల ఏరివేతకు భద్రత దళాలు ప్రత్యేక కార్యాచరణ రూపొందించుకొని ముందుకు వెళ్తున్నాయి. అందులోభాగంగా తరచూ ఎన్‌కౌంటర్లు చోటు చేసుకొంటున్నాయి.

## బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుంది



పార్లమెంట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన యూనియన్ బడ్జెట్-2025 పై లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నాయకుడు, కాంగ్రెస్ ఎంపీ రాహుల్‌గాంధీ స్పందించారు. ఈ బడ్జెట్ 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ వేసినట్టుగా ఉంది అని ఆయన ఎద్దేవా చేశారు. ప్రస్తుతం ప్రపంచమంతా అస్థిరత నెలకొని ఉందని, ఇలాంటి సమయంలో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దుకోవాల్సిన అవసరం ఉన్నదని, కానీ ప్రభుత్వం దివాళా కోరు ఆలోచనలు చేస్తున్నదని ఆయన మండిపడ్డారు. ఈ మేరకు ఆయన తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఒక పోస్టు పెట్టారు. బడ్జెట్‌లోని సానుకూల అంశాలు, లోపాల ప్రస్తావన ఎత్తకుండా రాహుల్‌గాంధీ నేరుగా 'బుల్లెట్ గాయాలకు బ్యాండ్ ఎయిడ్ లా బడ్జెట్ ఉంది' అని వ్యాఖ్యానించారు. అయితే మరోవైపు ప్రధాని నరేంద్రమోదీ మాత్రం బడ్జెట్‌పై ప్రశంసలు కురిపించారు. ఈ బడ్జెట్‌ను దేశంలోని 140 కోట్ల మంది ప్రజల ఆకాంక్షల బడ్జెట్‌గా అభివర్ణించారు. ఈ మేరకు ప్రధాని మోదీ ఒక వీడియో ప్రసంగాన్ని విడుదల చేశారు.

## అదుపుతప్పి కాలువలో పడ్డ వాహనం.. ఏడుగురు దుర్మరణం

వివాహ వేడుకకు వెళ్లిన 14 మందితో తిరిగివస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఈ ప్రమాదంలో ఏడుగురు దుర్మరణం పాలయ్యారు. ఇద్దరు తీవ్ర గాయాలతో చికిత్స పొందుతున్నారు. మరో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. హర్యానా రాష్ట్రం లోని ఫతేహాబాద్ జిల్లా లో ఈ ఘటన చోటుచేసుకుంది. శుక్రవారం రాత్రి హర్యానాకు చెందిన 14 మంది పంజాబ్‌లో ఓ వివాహ వేడుకకు హాజరై తిరిగి స్వస్థలానికి వస్తుండగా వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి కాలువలో పడింది. ఇది గమనించిన స్థానికులు వెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న పోలీసులు, స్థానిక అధికారులు హుటాహుటిన ఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. ముగ్గురిని రక్షించి ఆస్పత్రికి తరలించారు. వారిలో ఒకరు చికిత్స పొందుతూ మరణించారు. మిగతా ఇద్దరికి ప్రాణాపాయం తప్పిందని వైద్యులు వెల్లడించారు. శనివారం ఉదయం మరో ఆరు మృతదేహాలను వెలికితీశారు. ఇంకో ఐదుగురు గల్లంతయ్యారు. గల్లంతైన వారి కోసం గాలింపు కొనసాగుతోంది. మృతుల్లో ఓ ఏడాదిన్నర పసిబిడ్డ, పదేళ్ల బాలిక ఉన్నారు. ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు వెల్లడించారు.

మా లక్ష్యం - సామాజిక బలం RNI No: APTEL/2020/15906
స్వర్ణసాగరం
జాతీయ తెలుగు దినపత్రిక



# నా మాట నమ్మిన వాళ్లు బాగుపడ్డారు

-మొదటిపేజీ తరువాయి

ఐటీ అంటే తెలీదు. బిల్ గేట్స్ ఇంటర్నెట్ తీసుకొచ్చాక ప్రపంచమంతా కుగ్రామంగా మారింది. ఇంటర్నెట్ వచ్చాక టెక్నాలజీలో విప్లవాత్మక మార్పులు వచ్చాయి. ఆనాడు ఫైల్స్ మోసుకెళ్లి అమెరికాలో ప్రముఖ కంపెనీల చుట్టూ తిరిగాను. హైటెక్ సిటీ కట్టేందుకు చాలా శ్రమించాను. ఎన్నో సమావేశాలు నిర్వహించాను. హైటెక్ సిటీ చూశాక యువతకు బాగా చదువుకోవాలని ఆశ పుట్టింది. 9 ఏళ్లలో 300 ఇంజినీరింగ్ కాలేజీలు తెచ్చాను. ఆ కాలేజీలను చూసి యువత చదువుకున్నారు. ప్రపంచమంతా మన తెలుగువాళ్లు ఉన్నత ఉద్యోగాల్లో ఉన్నారు. నేడు అమెరికన్స్ తలసరి ఆదాయం 60 వేల డాలర్లు ఉంటే, అక్కడి మన తెలుగు వారి తలసరి ఆదాయం లక్షా 20 వేల డాలర్లుగా ఉంది. నన్ను అరెస్ట్ చేసినప్పుడు 80 దేశాల్లో తెలుగువారు 53 రోజులు ప్రదర్శన చేశారు. 100 దేశాల్లో మన తెలుగు వారు ఉండటం గర్వ కారణం. ఏపీని వర్క్ ఫ్రమ్ హోమ్ హబ్ గా మారుస్తాం. మొన్నటి సార్వత్రిక ఎన్నికల్లో ఇంటి నుంచి పనిచేసే విధానాన్ని ఒక నినాదంగా ప్రచారం చేశాను. కో వర్కింగ్ స్పేస్, వర్క్ ఫ్రమ్ హోమ్ తో మానవ వనరుల సమర్థ వినియోగం జరుగుతుంది.

భవిష్యత్ లో గ్రామాల్లో, చిన్న పట్టణాల్లో ఉన్నవారికి శిక్షణ అందించి అవకాశాలు కల్పించేందుకు స్పేస్ క్రియేట్ చేస్తాం. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో స్టార్టప్ కంపెనీలు పెడుతున్నాం. ఐదు ప్రాంతాల్లో టాటా ఇన్నవేషన్ హబ్స్ రాబోతున్నాయి. మీ ఊర్లోనే కూర్చుని పనిచేయవచ్చు. వీటితో పాటు వ్యవసాయ ఆధారిత పనులు చేసుకుంటూ అదనంగా సంపాదించవచ్చు.

**లోకేశ్ ఆలోచనల నుంచే వాట్సాప్ గవర్నెన్స్**

యువగళం పాదయాత్ర సమయంలో లోకేశ్ ఆలోచనలు నుంచి వచ్చిందే వాట్సాప్ గవర్నెన్స్. దీని ద్వారా పౌరులకు 161 ప్రభుత్వ సేవలు అందిస్తున్నాము. ఏడు నెలల్లో చెప్పిన దానికంటే ఎక్కువ పనులు చేసి ప్రజల రుణం



తీర్చుకుంటాను. నా తల్లి కష్టం ఏ ఆడబిడ్డకూ రాకూడదని దీపం పథకం పెట్టి దేశంలోనే మొదటిసారి గ్యాస్ అందించాము. ఇప్పుడు మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తున్నాం. త్వరలో ఇంట్లో ఎందరు పిల్లలుంటే అందరికీ తల్లికి వందనం ఇస్తాం. కేంద్రం ఇచ్చే నిధులతో కలిపి రైతు భరోసా కింద రూ. 20 వేలు అందిస్తాం. రూ. 6 కోట్లతో ఈ జిల్లాలో గుంతలు లేని రోడ్లు వేశామంటే మీరు ఎంచుకున్న ప్రభుత్వం ఏం చేసిందో ఈ ఒక్క ఉదాహరణ చాలు.

**సీమ సస్యశ్యామలానికి ఎన్టీఆర్ కారణం**

ఓ వైపు ఐటీ మరోవైపు వ్యవసాయాన్ని ప్రోత్సహిస్తున్నాము. రాయలసీమ నేడు ఇలా అయినా ఉందంటే అందుకు ఎన్టీఆర్ కారణం. రాయలసీమలో ప్రాజెక్టులు ప్రారంభించింది ఎన్టీఆర్ అయితే నేను వాటిని ముందుకు తీసుకెళ్లాను. 2014-2019 మధ్య నీటి పారుదల ప్రాజెక్టుల కోసం రూ. 64 వేల కోట్ల వ్యయం చేశాము. గత ప్రభుత్వం నీటి పారుదల రంగాన్ని నిర్వీర్యం చేసింది. విధ్వంస పాలనపై ప్రశ్నిస్తే నన్ను అక్రమంగా జైల్లో పెట్టారు. పోలవరాన్ని గోదావరిలో ముంచేశారు. మళ్లీ డయాఫ్రం వాల్ నిర్మించాల్సిన పరిస్థితి తెచ్చారు. మీకు కులాలు, ప్రాంతాలు, మతాలు వద్దు. ఎవరు మనకు న్యాయం చేశారు, ఎవరు ముందు చూపుతో ఆలోచించారు, ఎవరి వల్ల బాగుపడ్డామో మీరు ఆలోచించగలిగారంటే ఎప్పటికీ ఈ ప్రభుత్వానికే ఓటేస్తారు... అని సీఎం చంద్రబాబు అన్నారు.

**హైదరాబాదు అభివృద్ధిలో అడుగడుగునా నా కృషి ఉంది**

ఏపీ ముఖ్యమంత్రి ఇవాళ అన్నమయ్య జిల్లా మోటకట్లలో పర్యటించారు. గ్రామంలో ఇంటింటికీ తిరిగి సామాజిక పెన్షన్లను స్వయంగా అందించారు. ఓ కార్యక్రమంలో లబ్ధిదారులకు ఎలక్ట్రిక్ ఆటోలను పంపిణీ చేశారు. అనంతరం ఆటోడ్రైవర్లతో ముచ్చటించి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మోటకట్ల గ్రామంలో జరిగిన ప్రజావేదిక సభలో ఆయన ప్రసంగిస్తూ... గత ప్రభుత్వం రాష్ట్రాన్ని నాశనం చేసిందని, పోలవరం ప్రాజెక్టును గోదావరిలో ముంచేశారని వైసీపీ నాయకత్వంపై మండిపడ్డారు. అభివృద్ధిలో 20 ఏళ్లు వెనక్కి వెళ్లామని విచారం వ్యక్తం చేశారు. వైసీపీ పాలనలో ప్రజలు ఐదేళ్లు నష్టపోయారని, ప్రజల్లోనూ ఆలోచనా విధానం మారాలని చంద్రబాబు అభిప్రాయపడ్డారు. 2027 నాటికి పోలవరం పూర్తి చేస్తామని చంద్రబాబు స్పష్టం చేశారు. ఇక, హైదరాబాదులో అడుగడుగునా తన కృషి ఉందని చంద్రబాబు ఉద్ఘాటించారు. అప్పుడు హైదరాబాదును అభివృద్ధి చేశాం... ఇప్పుడు అమరావతి అభివృద్ధికి నడుం బిగించామని అన్నారు. మూడు రాజధానులు అని మూడు ముక్కలాటతో భ్రష్టుపట్టించారని విమర్శించారు. యువతకు సరైన భవిష్యత్ ను అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందని, గ్రామీణ ప్రాంతాల్లో వర్క్ ఫ్రమ్ హోమ్ విధానంలో పనిచేసే సాఫ్ట్ వేర్ ఇంజినీర్లకు మండలాల పరిధిలో టెక్ టవర్లు నిర్మిస్తామని చంద్రబాబు వెల్లడించారు. ప్రతి ఇంట్లో ఒక ఐటీ ఉద్యోగి ఉండాలన్నది కూటమి ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. ఏపీకి భారీగా పెట్టుబడులు వస్తుండడం శుభసూచకం అని, ఆరు నెలల్లోనే రూ.6 లక్షల కోట్ల పెట్టుబడులు సాధించామని చెప్పారు. స్వర్ణాంధ్ర-2047 విజన్ తో ముందుకెళుతున్నామని చంద్రబాబు పేర్కొన్నారు. 2047 నాటికి రాష్ట్రంలో పేదరిక నిర్మూలనే లక్ష్యమని తెలిపారు.

# అమరాతి ఔటర్‌లో మార్పులు

**విజయవాడ :** చంద్రబాబు ముఖ్యమంత్రి అయ్యాక.. అమరావతి పనులపై స్పెషల్ ఫోకస్ పెట్టారు. గతంలో నిలిచిపోయిన పనులను మళ్లీ స్టార్ట్ చేశారు. రాష్ట్ర ప్రభుత్వ నిధులు, కేంద్రం సహకారంతో పలు ప్రాజెక్టుల పనులు జరుగుతున్నాయి. వీటి సంగతి అటుంచితే.. అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని ప్రభుత్వ ప్రతిష్టాత్మకంగా తీసుకుంది. వీలైనంత త్వరగా దీని నిర్మాణాన్ని పూర్తి చేయాలని ప్రయత్నాలు చేస్తోంది.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణానికి తాజాగా మార్గం సుగమమైంది. కేంద్ర రవాణా, జాతీయ రహదారుల శాఖకు చెందిన అలైన్‌మెంట్ అప్రూవల్ కమిటీ ఓఆర్ఆర్‌కు ఆమోదం తెలిపింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు అలైన్‌మెంట్‌లో అప్రూవల్ కమిటీ నాలుగు చోట్ల స్వల్ప మార్పులను సూచించింది. దాని ప్రకారం మార్పులు చేసి.. రాష్ట్ర ప్రభుత్వం మరోసారి ప్రతిపాదనలు పంపింది. వాటికి కూడా ఆమోదం లభించింది..అమరావతి ఔటర్ రింగ్ రోడ్డుకు సంబంధించి దాదాపు వారం రోజుల్లో అధికారిక పత్రాలు అందుతాయని.. ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు చెబుతున్నారు..తాజాగా ఆమోదించిన అలైన్‌మెంట్ ప్రకారం.. ఔటర్ రింగ్‌రోడ్డు 189.4 కిలోమీటర్ల మేర ఏర్పాటు కానుందని అధికారులు చెబుతున్నారు.ఉమ్మడి కృష్ణా, గుంటూరు జిల్లాల్లోని 22 మండలాల పరిధిలోని 87 గ్రామాల మీదుగా 6 వరుసల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరగనుంది.ఇటీవల ఓఆర్ఆర్ అలైన్‌మెంట్‌పై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులు డ్రోన్ సర్వే చేశారు. ఈ సర్వేలో రెండు చోట్ల చేపల చెరువులు, ఒకచోట గోడౌన్, మరోచోట ?తర నిర్మాణం ఉన్నట్లు గుర్తించారు.కృష్ణా జిల్లాలో దుగ్గిరాలపాడు- జుజ్జూరు మధ్య, మైలవరం వద్ద, సగ్గూరు వద్ద, గుంటూరు జిల్లాలోని వేజెండ్ల-శలపాడు మధ్య మార్పులు చేయాలని అప్రూవల్ కమిటీ సూచించింది..ఔటర్



రింగ్ రోడ్డు తూర్పు భాగంలో.. కృష్ణా జల్లా వల్లూరుపాలెం-గుంటూరు జిల్లా మున్నంగి మధ్య 4.8 కిలోమీటర్ల మేర ఒక వంతెన, పల్నాడు జిల్లా బలుసుపాడు కృష్ణా జిల్లా మున్నలూరు మధ్య 3.150 కిలోమీటర్ల మేర మరో వంతెన నిర్మించనున్నారు. ఈ రెండు వంతెనలు కృష్ణా నదిపై ఉండనున్నాయి.అమరావతి ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణ వ్యయం రూ.16,310 కోట్లు అవుతుందని అంచనా వేశారు. ఈ మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరించనుంది. ఈ రోడ్డు నిర్మాణానికి వినియోగించే స్టీల్, సిమెంటుకు రాష్ట్ర జీఎస్టీని మినహాయించనున్నారు. ఇసుక, కంకర, గ్రావెల్‌పై సీనరేజి ఫీజును మినహాయిస్తామని చంద్రబాబు హామీ ఇచ్చారు. మొత్తం 11 విభాగాలుగా, 3 దశల్లో ఔటర్ రింగ్ రోడ్డు నిర్మాణాన్ని చేపట్టనున్నారు. విజయవాడ, గుంటూరు, మంగళగిరి, తాడేపల్లి, తెనాలి ఓఆర్ఆర్ పరిధిలోకి రానున్నాయి. దీని నిర్మాణంతో.. భూముల ధరలు పెరుగనున్నాయి. అటు కనెక్టివిటీ మరింత పెరుగుతుందని నిపుణులు చెబుతున్నారు.

# ఫిబ్రవరి 5న ఫీజు పోరు

**గుంటూరు :** కూటమి ప్రభుత్వం విద్యార్థులను మోసం చేసిందని.. వైసీపీ ఆరోపించింది. తాము విద్యార్థులకు అండగా నిలుస్తామని స్పష్టం చేసింది. ఈ మేరకు ఫిబ్రవరి 5న 'ఫీజు పోరు' పేరుతో ఉద్యమానికి రెడీ అవుతోంది. ఈ కార్యక్రమానికి సంబంధించిన పోస్టర్‌ను ఆ పార్టీ నేతలు విడుదల చేశారు. తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో మాజీ మంత్రులు అంబటి రాంబాబు. జోగి రమేష్, వెల్లంపల్లి శ్రీనివాస్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.ఫీజు పోరు కార్యక్రమంలో భాగంగా.. ఫిబ్రవరి 5న రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి జిల్లా కేంద్రంలో.. విద్యార్థులు, వారి తల్లిదండ్రులతో కలిసి వైసీపీ నేతలు, విద్యార్థి సంఘాల ప్రతినిధులు కలెక్టర్లకు డిమాండ్ పత్రాలు ఇవ్వనున్నారు. కూటమి ప్రభుత్వం విద్యా దీవెన కింద రూ.2,800 కోట్లు, వసతి దీవెన కింద రూ.1100 కోట్ల స్కాలర్‌షిప్.. రెండూ కలిపి దాదాపు రూ.3900 కోట్లు బకాయి పడిందని వైసీపీ నేతలు ఆరోపిస్తున్నారు.ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా.. కొన్ని చోట్ల కాలేజీల యాజమాన్యాలు విద్యార్థులను క్లాస్‌లకు రానివ్వడం లేదని.. మరికొన్ని చోట్ల సర్టిఫికెట్లు ఇవ్వడం లేదని వైసీపీ నాయకులు ఆరోపిస్తున్నారు. పేద విద్యార్థులు చదువులు మానుకుని కూలీ చేసుకోవాల్సిన పరిస్థితిని కల్పించారని విమర్శలు గుప్పిస్తున్నారు. ప్రతి పేద విద్యార్థి ప్రపంచ స్థాయిలో అవకాశాలకు పోటీ పడాలని




ఆనాడు సీఎంగా జగన్ భావిస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో చంద్రబాబు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటం ఆడుతున్నారని వైసీపీ లీడర్లు ఫైర్ అవుతున్నారు.వైఎస్సార్ పక్కాగా ఫీజు రీయింబర్స్‌మెంట్ అమలు చేశారు. నిరుపేద కుటుంబాలకు వారి పిల్లల ఫీజులు భారం కాకూడదనే ఉద్దేశంతో ఈ పథకానికి రూపకల్పన చేశారు. ఆ తర్వాత జగన్ ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను మరింత పటిష్టంగా అమలు చేశారు. 2019లో చంద్రబాబు రూ.2800 కోట్లు బకాయిలు పెట్టి దిగిపోయారు. సీఎంగా జగన్ ఆ బకాయిలు చెల్లించారు. జగన్ కంటే ఇంకా ఎక్కువగా మేలు చేస్తామంటూ గత ఎన్నికల్లో ప్రజలను నమ్మించిన కూటమి పార్టీలు అధికారంలోకి వచ్చాయి. తీరా గద్దెనెక్కిన తరువాత విద్యార్థుల ఉసురు పోసుకుంటున్నారు' అని వైసీపీ విమర్శించింది.ప్రతిపక్షంగా వైసీపీ ఈ అన్యాయాన్ని చూస్తూ ఊరుకోదు. కచ్చితంగా ప్రభుత్వ మెడలు వంచి విద్యార్థులకు న్యాయం జరిగేలా పోరు కొనసాగిస్తాం. విద్యాశాఖ మంత్రి లోకేష్ ఇప్పటికైనా విద్యార్థులను ఆదుకునేందుకు ఫీజు బకాయిలను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాం. ఫిబ్రవరి 5వ తేదీ లోగా మొత్తం బకాయిలను చెల్లించకపోతే తీవ్ర పరిణామాలను ఈ ప్రభుత్వం ఎదుర్కోవాల్సి వస్తుంది. ఇప్పటికే ఇచ్చిన హామీలను ఎగ్గొట్టేందుకు కూటమి ప్రభుత్వం చేస్తున్న దిగజారుడు రాజకీయాలను చూసి ప్రజలు ఈసడించుకుంటున్నారు' అని వైసీపీ నేతలు వ్యాఖ్యానిస్తున్నారు.

## వికసిత్ భారత్ వైపు నడిపించేలా బడ్జెట్..

-మొదటిపేజీ తరువాయి



మధ్యతరగతి, యువత... ప్రతి ఒక్కరి సంక్షేమాన్ని, అభివృద్ధిని దృష్టిలో ఉంచుకున్నారని చెప్పుకొచ్చారు. రూ.10 లక్షల విలువైన క్రెడిట్ కార్డులు మంజూరు చేయడంతో సూక్ష్మ, మధ్య తరహా పరిశ్రమలకు ఊతం దొరుకుతుందని చెప్పారు. 5 లక్షల మంది ఎస్సీ, ఎస్టీ మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రూ.2 కోట్ల రుణాలు ఇవ్వడం ద్వారా ఆయా వర్గాల్లోని మహిళల ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందని వివరించారు. రూ.12 లక్షల వరకూ వ్యక్తిగత ఆదాయ పన్ను మినహాయింపు మూలంగా ఉద్యోగ వర్గాలకు ఎనలేని ఊరట లభిస్తోందన్నారు. ఈ తరహా సంస్కరణలు కచ్చితంగా మధ్యతరగతిని ఆర్థికంగా బలోపేతం చేస్తాయని చెప్పారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఇస్తున్న అండదండలు కేంద్ర బడ్జెట్‌లోనూ కొనసాగిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టుకు సంబంధించి సవరించిన అంచనాలకు ఆమోదం తెలపడం మూలంగా రాష్ట్రానికి జీవనాడి అయిన ఆ ప్రాజెక్ట్ వేగంగా పూర్తి చేసే అవకాశం లభించిందని అన్నారు. పోలవరం ప్రాజెక్ట్‌కు రూ.5,936 కోట్లు, బ్యాలెన్స్ గ్రాంటుగా రూ.12,157 కోట్లు ప్రకటించడం శుభపరిణామమని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన సదవకాశాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం సద్వినియోగం చేసుకుంటుందని వివరించారు. విశాఖ ఉక్కు పరిశ్రమకు రూ.3295 కోట్లు కేటాయించడం ద్వారా ఆ ప్లాంట్ పరిరక్షకు ఎన్డీఏ ప్రభుత్వం కట్టుబడి ఉందని మరోమారు స్పష్టమైందన్నారు. విశాఖ పోర్టుకు రూ.730 కోట్లు నిధులు ఇవ్వడం ద్వారా పోర్టు సామర్థ్యం పెరుగుతుందని చెప్పారు. వాణిజ్య విస్తృతికి ఆస్కారం కలుగుతుందని.. 2019-24 మధ్య రాష్ట్రం పాలన, ఆర్థికపరమైన విధ్వంసాన్ని ఎదుర్కొందన్నారు. ఆ విపత్కర పరిస్థితుల నుంచి బయటపడుతున్న ఈ తరుణంలో రాష్ట్రానికి అమూల్యమైన ప్రోత్సాహాన్ని ఇస్తున్న ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌లకు పవన్ కల్యాణ్ ధన్యవాదాలు తెలిపారు.

## వారిపై పోస్టులు పెట్టారో జాగ్రత్త..

-మొదటిపేజీ తరువాయి

శుక్రవారం శ్రీకాకుళం జిల్లాలో బాలికను ఒక వ్యక్తి కొడితే గ్యాంగ్ రేప్ అని వైసీపీ నేతలు అబద్ధపు ప్రచారం చేశారన్నారు. నిన్న శ్రీకాకుళం జిల్లాలో బాలిక ఇష్యూకు సంబంధించి నిందితుడిని 24 గంటల్లో పట్టుకున్నామన్నారు. మాజీ మంత్రి ధర్మాన , మరికొందరు వైసీపీ నేతలు బాలిక ఇంటికి వెళ్లి రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. బాధిత కుటుంబం అత్యాచారం జరగలేదని ఫిర్యాదు ఇచ్చినా కావాలనే వైసీపీ నేతలు నీచ రాజకీయం చేస్తున్నారన్నారు. ఎవరైనా సరే నిందితులను 24 గంటల్లో పట్టుకుంటున్నా మన్నారు. మహిళలతో గంట, అరగంట అన్నవారు వైసీపీలో మంత్రులు అయ్యారని వ్యాఖ్యలు చేశారు. వైసీపీ నేతలు సోషల్ మీడియాలో మహిళలపై తప్పుడు పోస్టులు పెడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ప్రభుత్వం మీద బురదజల్లే క్రమంలో వైసీపీ నేతలు ఆడపిల్లల జీవితాలతో ఆడుకుంటున్నారన్నారు. నిజం తెలుసుకోకుండా ట్విట్టర్, సోషల్ మీడియాలో మహిళలపై పోస్టులు పెడితే వెంటనే అరెస్టులు ఉంటాయని హోంమంత్రి వంగలపూడి అనిత హెచ్చరికలు చేశారు. కాగా.. శ్రీకాకుళంలో బీఎస్సీ విద్యార్థినిపై దాడి తీవ్ర కలకలం రేపిన విషయం తెలిసిందే. విజయనగరం జిల్లాకు చెందిన యువతి శ్రీకాకుళం ప్రభుత్వ బీసీ వసతి గృహంలో ఉంటున్న విద్యార్థినిపై కొందరు వ్యక్తులు దాడి చేశారు. ఇంటర్న్‌షిప్ చేస్తున్న యువతి కళాశాలకు వెళ్లకుండా హాస్టల్‌లోనే ఉంటోంది. ఈ క్రమంలో నిన్న పుస్తకాల కోసం బయటకు వెళ్లిన విద్యార్థిని రాత్రి సమయంలో హాస్టల్ సమీపంలోని అపస్మారకస్థితిలో పడి ఉండటాన్ని తోటి విద్యార్థినులు గుర్తించి హాస్టల్ వార్డెన్‌కు సమాచారం ఇచ్చారు. విద్యార్థిని శరీరంపై గాయాలు ఉండటంతో వెంటనే ఆస్పత్రికి తరలించారు. అయితే విద్యార్థినిపై అత్యాచారం జరిగినట్లు ఆధారాలు ఏమీ లేవని ఆస్పత్రి సూపరింటెండెంట్ తెలిపారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. అలాగే విద్యార్థినిపై దాడికి సంబంధించి మంత్రులు అనిత, అచ్చెన్నాయుడు ఆరా తీశారు. బాధ్యుతలపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్, ఎస్పీని ఆదేశించారు.

## జగన్ ప్రజల్లోకి వస్తారు...

-మొదటిపేజీ తరువాయి

రీజినల్ కో-ఆర్డినేటర్ పెద్దిరెడ్డి రాంచంద్రారెడ్డి పేర్కొన్నారు. శనివారం కర్నూలు జిల్లాలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు. మోసాలతో చంద్రబాబు కాలం వెల్లబుచ్చుతున్నాడని మండిపడ్డారు. రాష్ట్రంలో ఏ ఎన్నికలు వచ్చినా కూటమిని ఓడించేందుకు సిద్ధంగా ఉన్నారని పేర్కొన్నారు. గత ఏడు నెలల కూటమి పాలనలో జరుగుతున్న దౌర్జన్యాలు, మోసాలు, అక్రమ కేసులను ప్రజలకు వివరించి వారిని చైతన్య పరచాలని నాయకులకు పిలుపునిచ్చారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పెద్దిరెడ్డి సూచించారు. కూటమి ప్రభుత్వం హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసం చేస్తోందని విమర్శించారు. కరోనా సమయంలో కూడా సంక్షేమ పథకాలను కొనసాగించిన ఘనత జగన్ దని చెప్పారు. కోవిడ్ సమయంలో రెండేళ్ల పాటు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ... ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేశారని కొనియాడారు. కరోనా సమయంలో చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్ లోని ఇంటికే పరిమితమయ్యారని ఎద్దేవా చేశారు. ఏ ఎన్నికలు వచ్చినా కూటమి ప్రభుత్వాన్ని ఓడించేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారని పెద్దిరెడ్డి చెప్పారు. ప్రజల తరపున పోరాటం చేయాలని... జగన్ ను మళ్లీ సీఎంను చేసుకోవాలని అన్నారు. త్వరలోనే వైఎస్ జగన్ ప్రజల్లోకి రానున్నారని వివరించారు. ప్రజా సమస్యలపై పోరాటాలకు సిద్ధంగా ఉండాలని అన్నారు. ఐదేళ్ల వైసీపీ పాలనలో అన్ని వర్గాలకు మేలు జరిగిందని , మధ్యవర్తుల ప్రమేయం లేకుండా నేరుగా లబ్ధి చేకూర్చామని పేర్కొన్నారు. కరోనా కష్టకాలంలోనూ ఆర్థిక ఇబ్బందులున్నా కూడా చెప్పిన మాట ప్రకారం ప్రజలకు సంక్షేమ కార్యక్రమాలు అందించామని వివరించారు.

## ఇక అంతా ఆయనేనా

**ఒంగోలు :** వైసీపీలో నెంబరు టూ అనుకునే వారంతా వరసగా వెళ్లిపోతున్నారు. జగన్ పార్టీని వీడి సీనియర్ నేతలు వెళ్లిపోతుండటంతో ఇక నెంబరు 2 స్థానం ఎవరిదన్న దానపై ఆసక్తికరమైన చర్చ మొదలయింది. మొన్నటి వరకూ విజయసాయిరెడ్డి వైసీపీలో నెంబరు టూ గా వ్యవహరించారు. ఆయనను కొద్దికాలం క్రితం జగన్ ఉత్తరాంధ్రకు ఇన్ ఛార్జిగా కూడా నియమించారు. అయితే ఆయన రాజీనామా చేసి వెళ్లిపోవడంతో ఇప్పుడు జగన్ ఎవరి మీద ఎక్కువ ఆధారపడతారన్న దానిపై చర్చ జరుగుతుంది. సజ్జల రామకృష్ణారెడ్డి ఉన్నప్పటికీ ఆయన ప్రత్యక్ష రాజకీయాలకు దూరంగా ఉంటారు. అధికారంలో ఉన్న ఐదేళ్ల పాటు ఆయన ప్రభుత్వ సలహాదారుగానే పనిచేశారు.. జగన్ చెప్పిన పనిని చేయడమే సజ్జల రామకృష్ణారెడ్డి చేసేవారు. జగన్ ఆదేశాలను అమలు చేసేంత వరకే సజ్జల పని. అంతకు మించి జగన్ వద్ద ఫ్రీగా మాట్లాడేందుకు కూడా ఆయనకు అవకాశం లేదన్నది అందరికీ తెలిసిందే. 2024 ఎన్నికల్లో ఓటమి పాలయిన తర్వాత సజ్జల రామకృష్ణారెడ్డి కొంత ఇబ్బంది పడుతున్నారు. ఆయనపై వరసగా కేసులు కూడా నమోదయ్యాయి. సకల శాఖ మంత్రిగా ఆయన నాడు పేరు పొందడంతో ప్రస్తుత అధికార పార్టీకి లక్ష్యంగా మారడంతో ఆయన కొంత దూరంగా ఉంటూ వస్తున్నారు. రేపు ఎన్నికల సమయం వరకూ సజ్జల రామకృష్ణారెడ్డి యాక్టివ్ అయ్యే అవకాశాలు ఎంత మాత్రం లేవన్నది స్పష్టంగా తెలుస్తోంది. ఇక మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసులు రెడ్డి సయితం వైసీపీని వదిలి జనసేన పార్టీలోకి వెళ్లిపోయారు. జగన్ కు దగ్గర బంధువు కావడంతో ఆయనకు కొంత ఫ్రీ హ్యాండ్ ఉండేది. ప్రకాశం జిల్లాలో ఆయన చెప్పిన వారికే 2014 నుంచి 2024 వరకూ జరిగిన ఎన్నికల్లో అనేక నియోజకవర్గాల్లో జగన్ టిక్కెట్ ఇచ్చారంటారు. ఆయన సిఫార్సుకు అంత వాల్యూ జగన్ ఇచ్చేవారు. అదే సమయంలో జగన్ కు బాబాయి అయిన వైవీ సుబ్బారెడ్డి ప్రకాశం జిల్లాలో చేయి పెట్టడానికి వీలయ్యేది కాదు. ఎందుంకటే బాలినేని, వైవీ సుబ్బారెడ్డికి మధ్య పొసగేది కాదు. అందుకే జగన్ వైవీ సుబ్బారెడ్డికి రెండుసార్లు టీటీడీ ఛైర్మన్ పదవి ఇచ్చి ఆధ్యాత్మిక కార్యక్రమాలకే పరిమతం చేశారంటారు. ఇక ఇప్పుడు విజయసాయిరెడ్డి పార్టీలో లేరు. బాలినిని జనసేనలో ఉన్నారు.

# పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఈనెల 7వ తేదీ తలపెట్టిన లక్ష డబ్బులు

స్వర్ణ సాగరం రామకుప్పం ఫిబ్రవరి 1

మండల పరిధిలోని హరిజన కోట గ్రామంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు వెంకటేష్ మాదిగ మండల అధ్యక్షుడు గోవింద మాదిగ ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ లక్ష్యం అభినవ అంబేద్కర్ మహాజన నేత మందకృష్ణ మాదిగ గత 30 సంవత్సరాలుగా పోరాటం చేస్తున్న నేపథ్యంలో భారత దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఎస్సీ రిజర్వేషన్ చట్టబద్ధత రాష్ట్రాలు చేసుకునే హక్కు ఉందని తీర్పు ఇచ్చిన తర్వాత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్సీ రిజర్వేషన్ ల చట్టభద్రతకై వన్ మెన్ కమిషన్ చైర్మన్ ని ఏర్పాటు చేసిందని వన్ మెన్ కమిషన్ చైర్మన్ ఆంధ్రప్రదేశ్ లోని 13 జిల్లాలు తిరిగి మాదిగ ఉపకులాల స్థితిగతులపై విజ్ఞప్తులను స్వీకరించిందని ఈ నేపథంలో అధినేత మాదిగ ఉపకులాల వైపు ప్రపంచం మొత్తం చూసే విధంగా ఫిబ్రవరి 7న హైదరాబాద్ కేంద్రంగా లక్ష డబ్బులు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని అలాగే ప్రతి గ్రామంలోని ప్రతి ఒక్క ఇంటి నుండి డప్పు తీసుకుని తిరిగి రావాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి రామన్న నర్సింహులు నాగరాజు సుబ్రహ్మణ్యం కదిరప్ప పెంటప్ప తదితరులు పాల్గొన్నారు



# సిపిఎం పార్టీ రాష్ట్ర 27వ మహాసభలను జయప్రదం చేయండి

## నెల్లూరు కి తరలి రండి అని పిలుపునిచ్చిన సీపీఎం పార్టీ

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01

రేణిగుంట మండలం గురవరాజు పల్లి పంచాయతీ సి డబ్ల్యూ సి హమాలి వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10 గంటలకు స్థానిక ఆంజనేయస్వామి గుడి వద్ద సిపిఎం పార్టీ 27వ రాష్ట్ర మహాసభలు జయప్రదం చేయాలని గోడ పత్రికలను విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టీ రేణిగుంట ఏర్పేడు మండలాల ప్రాంతీయ కమిటీ కన్వీనర్ కొండ్రెడ్డి హరినాథ్ మాట్లాడుతూ నెల్లూరు జిల్లాలో సిపిఐ(ఎం) పార్టీ 27వ రాష్ట్ర మహాసభలో ఫిబ్రవరి 1,2,3 తేదీల్లో జరుగుతున్న సందర్భంగా మూడో తేదీ మధ్యాహ్నం 3 గంటలకు నెల్లూరు ఆత్మకూరు బస్టాండు వద్దనుండి భారీ ప్రదర్శన సాయంత్రం 4. గంటలకు వి ఆర్ హై స్కూల్ గ్రౌండ్ వద్ద బహిరంగ సభ రాష్ట్ర సమగ్రాభివృద్ధి ప్రజా సంక్షేమం సామాజిక న్యాయం సాధనకై జరిగే బహిరంగ సభలో కార్మికులు కర్షకులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు మేధావులు పాల్గొని జయప్రదం చేయవలసిందిగా పత్రికా ప్రకటన ద్వారా కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు కొండ్రెడ్డి హరినాథ్, ఈశ్వరమ్మ, సి డబ్ల్యూ సి హమాలి వర్కర్స్ యూనియన్ నాయకులు శివ, విజయ్, నాగూర్ బాషా తదితరులు పాల్గొన్నారు.



# బాధ్యతాయుతంగా ఎన్టీఆర్ పెన్షన్ పంపిణీ కార్యక్రమం

రేణిగుంట స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01



శ్రీకాళహస్తి నియోజకవర్గం ఎమ్మెల్యే బొజ్జల సుధీర్ రెడ్డి ఆదేశాలను అనుసరిస్తూ ప్రజా సంక్షేమానికి వయో వృద్ధులు మరియు వితంతువులు సంక్షేమానికి కోసం పెద్ద పీఠ వేసిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆశయాలను ఇంటి ఇంటి కి చేర్చటమే ప్రథమ కర్తవ్యంగా భావించి నియోజకవర్గం టిడిపి నాయకులు ఏలుమలై రెడ్డి మరియు అఫ్రోజ్ కలిసి సేవా కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం పట్టణంలోని జిఎం స్ట్రీట్ మరియు పోలీస్ లైన్ వీధి బూత్ నెంబర్ 169 లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా ఇంటి వద్ద కే పెన్షన్ పంపిణీ కార్యక్రమాన్ని బాధ్యతాయుతంగా నిర్వర్తించారు.

# 3న నర్రవాడలో శ్రీ జనార్ధనస్వామి ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ

## శ్రీశ్రీశ్రీత్రిదండి శ్రీమన్నారాయణ రామానుజ చిన్న జీయర్ స్వామి పర్యవేక్షణ

దుత్తలూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 1

మండలంలోని నర్రవాడ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ జనార్ధన స్వామి వారి ఆలయ జీర్ణోద్ధరణ మహా సంప్రోక్షణ కార్యక్రమం 3సోమవారంపరమహంస పరివ్రాజకులు శ్రీశ్రీశ్రీ త్రిదండి శ్రీమన్నారాయణ చినజీయర్ స్వామి పర్యవేక్షణలో నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ మాదాల ఎస్ బాబురావుఆలయ ఇన్స్పెక్టర్ ఆర్ కృష్ణ చైతన్య గ్రామస్తులు భక్తులు తమ ఆహ్వాన పత్రంలో తెలిపారు.ఈసంప్రోక్షణ కార్యక్రమంలో విశిష్ట అతిథులు రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా ఉదయగిరి శాసనసభ్యులు కాకర్ల సురేష్ ఇతర ముఖ్య నాయకులు ప్రత్యేక ఆహ్వానితులుం జరవుతున్నట్లు కమిటీ ఆధ్వర్యంలో రూపొందించిన ఆహ్వాన పత్రికలో పేర్కొన్నారు. శ్రీ జనార్ధన స్వామి ఆలయానికివిశేష చరిత్ర ఉన్నట్లు చరిత్ర పుటల ద్వారా తెలుస్తుంది

# మూడవ తేదీ దేవస్థానం నందు మహా సరస్వతి యాగం

కాణిపాకం ,ఫిబ్రవరి 1 స్వర్ణసాగరం



దేవస్థానం ఆస్థాన మండపం నందు మూడవ తేదీ మహా సరస్వతి యాగం. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి దేవస్థానం నందు 3వ తేదీన వసంత పంచమి సందర్భంగా ఆస్థాన మండపం నందు మహా సరస్వతి యాగం నిర్వహి ంచడం జరుగుతుంది, కావున ఈరోజు ఆస్థా న మండపం నందు ఏర్పాట్లను పరిశీలించిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఈ.ఈ వెంకటనారాయణ, ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్ వాసు, కోదండపాణి, ఇంజనీరింగ్ ఏ.ఈలు తదితరులు ఉన్నారు.

# పర్యావరణం కాపాడడం సమిష్టి బాధ్యత



## సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత సురేష్ నాయుడు

వెంకటాచలం స్వర్ణసాగరం ఫిబ్రవరి 1

పర్యావరణం కాపాడడం సమిష్టి బాధ్యత అని సర్వేపల్లి నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయ నేత బొబ్బేపల్లి సురేష్ నాయుడు పేర్కొన్నారుశనివారం కాకుటూరు శివాలయ ఆవరణలో మొక్కలు నాటారునియోజకవర్గంలోని 117 పంచాయతీలలో మొక్కలు నాటే కార్యక్రమానికి శ్రీకారం చుట్టాలని విజ్ఞప్తి చేశారుకుటుంబాలు సమైక్యంగా ఐదు మొక్కలను నాటి పర్యావరణ సమతుల్యాన్ని కాపాడాలని కోరారు ఈ కార్యక్రమంలో పినిశెట్టి మహేష్ కే శివకుమార్ ఎస్ శ్రీహరి పి సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# నేడు జనంలోకి జనసేన బహిరంగ సభను విజయవంతం చెయ్యండి

## పిలుపునిచ్చిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య


ఐరాల, ఫిబ్రవరి 1 స్వర్ణ సాగరం



జనంలోకి జనసేన బహిరంగ సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చిన ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపి శివయ్య. శనివారం విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి 2వ తేదీ పుంగనూరు నియోజకవర్గం సోమల మండలం లోని జడ్పీ హైస్కూల్ క్రీడా మైదానంలో హాజరు కానున్న జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు హాజరుకానున్నారు. ఈ సభను జిల్లా నలుమూలల నుంచి జనసైనికులు కూటమి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఉమ్మడి చిత్తూరు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి ఏపీ శివయ్య పిలుపునిచ్చారు.

# స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తుల ఆహ్వానం...

స్వర్ణసగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 1 :



బ్యాంకు ఆదరితో స్వయం ఉపాధి పథకం ద్వారా బీసీ, కాపు కార్పొరేషన్లకు సంబంధించి దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు కుప్పం మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు పేర్కొన్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలో 129 యూనిట్లకు సంబంధించి అర్హులైన వారు ఫిబ్రవరి 7వ తేదీ లోపు ఆన్ లైన్లో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. మరిన్ని వివరాలకు సంబంధిత సచివాలయాల్లో గాని మున్సిపల్ కార్యాలయంలో కానీ సంప్రదించవచ్చని తెలిపారు...

# శ్రీవారి సేవలో పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్

కాణిపాకం, ఫిబ్రవరి 1 స్వర్ణ సాగరం

కలియుగ ప్రత్యక్ష దైవం తిరుమల శ్రీవారిని పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ దర్శించుకున్నారు. శనివారం ఉదయం స్వామి వారి నైవేద్య విరామ సమయంలో పూతలపట్టు నియోజకవర్గ నాయకులతో కలిసి పూతలపట్టు శాసనసభ్యులు డాక్టర్ కలికిరి మురళీమోహన్ స్వామి వారి సేవలో పాల్గొని మొక్కులు చెల్లించుకున్నారు. దర్శనంతరం ఆలయ రంగనాయకుల మండపంలో వేద పండితులు వేద ఆశీర్వాదం అందించగా, ఆలయ అధికారులు పట్టు వస్త్రంతో సత్కరించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు, చిత్ర పటాన్ని అందజేశారు. అనంతరం ఆలయ వెలుపలకు వచ్చిన ఆయన మీడియాతో మాట్లాడుతూ కలియుగ వైకుంఠ నాధుడి ఆశీస్సులు అందుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, పూతలపట్టు నియోజకవర్గం ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని, పూతలపట్టు నియోజకవర్గాని అన్ని విధాలుగా అభివృద్ధి చేసే శక్తిని ప్రసాదించాలని స్వామి వారిని వేడుకున్నట్లు పూతలపట్టు శాసనసభ్యులు మురళీమోహన్ తెలిపారు.



తిరుపతి

చిత్తూరు నెల్లూరు అనంతపురం

విలేకరులు కావలెను

సంప్రదించండి : 9440352036

# లెప్రసీపై అవగాహన కార్యక్రమం



స్వర్ణ సాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 1:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండల వైద్యాధికారుల ఆదేశాల మేరకు వైద్య సిబ్బంది తీర్థం గ్రామం నందు లెప్రసీ అవగాహన కార్యక్రమం జరిపారు. వైద్యాధికారి కాంతమ్మ మాట్లాడుతూ.. ప్రజలకు లెప్రసీ ఎలా వస్తుంది, వాటి లక్షణాలు, స్పర్శ లేని మచ్చలు గురించి వివరించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలి, వ్యక్తిగత శుభ్రత పాటించాలని తెలిపారు. కార్యక్రమంలో హెచ్ఎం చిట్టిబాబు, వీ ఒ సంఘం లీడర్ ఆదిలక్ష్మి, ఆశా పాల్గొన్నారు.

# వీరాంజనేయ స్వామి బాలలయము ప్రతిష్ట మహోత్సవము పూజ



కాణిపాకం, ఫిబ్రవరి 1 స్వర్ణ సాగరం

స్వామి వారి దేవస్థానం నందు శ్రీ వీరాంజనేయ స్వామి భాలలయము ప్రతిష్ట మహోత్సవం పూజ. కాణిపాక శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానం ఆలయం నందు గల శ్రీ వీరాంజనేయ స్వామి ఆలయమును దాతలచే పునర్నిర్మాణము చేపట్టుతున్నందున శనివారం వీరాంజనేయ స్వామి బాలలయము ప్రతిష్ట మహోత్సవము పూజ ప్రారంభం ఈరోజు మొదటి రోజు పుణ్యాహవాచనం, అంకురార్పణ, పాలిక ఆరాధన, నివేదన, తదితర పూజలు వైభవంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, అర్చకులు, వేద పండితులు, పాల్గొన్నారు.

# కడపనత్తంలో జోరుగా పారిశుద్ధ్య పనులు



స్వర్ణసాగరం బైరెడ్డిపల్లి ఫిబ్రవరి 1:-

చిత్తూరు జిల్లా బైరెడ్డిపల్లి మండలం కడపనత్తం పంచాయతీ తిరుమల నాయుని కుప్పంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. ఐదు రోజుల క్రితం జ్వరంతో బాధపడుతూ పదేళ్ల చిన్నారి వైష్ణవెజ్ మృతి చెందింది. దీంతో సర్పంచ్ ప్రభాకర్ ఆధ్వర్యంలో పారిశుద్ధ్య పనులు చేపట్టారు. గ్రామంలోని మురుగునీటి కాలువలు శుభ్రపరిచి మురుగు నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకున్నారు. గ్రామంలోని ఓవర్ హెడ్ ట్యాంక్ను శుభ్రబ బ్లీచింగ్ చల్లారు.

# ద్విచక్ర వాహనాన్ని కారు ఢీ ఇద్దరికీ తీవ్ర గాయాలు

పూతలపట్టు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 1

ద్విచక్ర వాహనాన్ని కారు ఢీకొనడంతో ఇద్దరికి తీవ్ర గాయాలైన సంఘటన మండలంలో చోటుచేసుకుంది బాధితులు వివరాల మేరకు శనివారం ఆకనామ్బట్టు దళితవాడకు చెందిన పి బాలచంద్ర పి కళ్యాణి ఇరువురు ద్విచక్ర వాహనంలో టి రంగంపేట క్రాస్ ఫ్లైఓవర్ వద్ద తన స్వగ్రామమైన ఆకనాబట్టుకు పూతలపట్టు నుండి సర్వీసు రోడ్ లో వెళుతుండగా అదే సర్వీస్ రోడ్డులో తిరుపతి వైపు నుండి చిత్తూరుకు వస్తున్న కారు అతివేగముగా అజాగ్రత్తగా వచ్చి ద్విచక్ర వాహనాన్ని ఢీకొనడంతో బాలచంద్ర కు ఎడమ చేయి విరిగి ముఖములో తీవ్ర గాయాలైనవి అదేవిధంగా కళ్యాణికి ఎడమ కాలు విరిగి తీవ్ర గాయాలైన వీరిని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి ప్రధమ చికిత్స కు వెళ్లగా అక్కడనుండి మెరుగైన వైద్య సేవలకు తిరుపతి పట్టణంలో ఉన్న అమరన్ హాస్పిటల్కు వెళ్లారు పూతలపట్టు పోలీస్ వారికి ఫిర్యాదు చేయడమైనది

# విద్యుత్ తీగల చోరీ ముఠా అరెస్ట్....



పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 1.

మండల పరిధిలోని రోసనూరు,సిఎన్ పేట గ్రామ పొలాల్లోని విద్యుత్ తీగలు, విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ లో ఉన్న రాగి సామాగ్రి చోరికి పాల్పడుతున్న నలుగురు నిందుతులతో పాటు వాటిని కొనుగోలు చేసుకుంటున్న మరో ఇద్దరు నిందుతులను అరెస్ట్ చేసినట్టు నాయుడుపేట రూరల్ సీఐ సంఘమేశ్వర్ రావు తెలిపారు. శనివారం స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కేసు వివరాలను వెల్లడించారు. పెళ్లకూరు మండల పరిధిలోనే కాకుండా దొరవారిసత్రం, నాయుడుపేట, ఓజిలి, శ్రీకాళహస్తి పరిసర ప్రాంతాల్లోని సుమారు 26 ట్రాన్స్ ఫార్మర్లు పగల కొట్టి అందులో ఉన్న కాపర్ ను దొంగతనం చేసారని తెలిపారు. వీరిపైన 11 కేసులు నమోదు చేసినట్టు తెలిపారు. వారి దగ్గర నుండి 225 కేజీల సుమారు 2 లక్షల 97 వేలు విలువ గల రాగి వైర్ ను, ముద్దాయిలు దొంగతనానికి ఉపయోగించిన 10 లక్షల రూపాయల విలువ చేసే 2 ఆటోలు ను స్వాధీనం చేసుకోవడం జరిగిందన్నారు. కేసును చేదించిన ఎస్సై నాగరాజుకు, సిబ్బందికి సీఐ అభినందనలు తెలిపారు.

# రూ. 9.02 లక్షల ప్యాకేజితో పేదరికాన్ని ఛేదించిన యువతి.....

### హర్షం వ్యక్తం చేసిన తల్లి తండ్రులు...

పెళ్లకూరు స్వర్ణసాగరం ఫిబ్రవరి 1.



మండలంలోని చెంబేడు దళిత కాలనీకి చెందిన మూరతొట్టి సిద్దయ్య, గాయత్రి దంపతుల కుమార్తె పూర్ణిమ. పేదరికాన్ని చేదించి 9.02 లక్షల ప్యాకేజీ తో మంచి ఉద్యోగం సాధించింది. రెక్కాడితే గాని డొక్కాడని కుటుంబంలో జన్మించిన పూర్ణిమ పట్టుదల ఉంటే దేనినైనా సాధించగలము అని నిరూపించింది. స్థానిక చెంబేడు జడ్పీ హైస్కూల్ లో 10 వ తరగతి పూర్తి చేసుకొని పలమనేరు ప్రభుత్వ మహిళా పాలిటెక్నికల్ కళాశాలలో ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ చివరి సంవత్సరం చదువుతోంది. ఈ క్రమంలో రాష్ట్ర సాంకేతిక విద్యా మండలి రాష్ట్ర వ్యాప్తంగా పాలిటెక్నికల్ కళాశాలలో డిప్లమా ఇన్ ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ విభాగం విద్యార్థులకు టెక్సాస్ ఇన్స్ట్రుమెంట్ కంపెనీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రాంగణ ఎంపికలకు రాష్ట్రంలోని అన్ని కళాశాలలో 1200 మంది విద్యార్థులు హాజరు కాగా వీరిలో 15 మంది విద్యార్థులు మాత్రమే ఎంపికయ్యారు . ఇందులో చెంబేడు గ్రామానికి చెందిన పూర్ణిమ15 మందిలో ఒకరిగా నిలిచింది. వార్షిక వేతనంగా రూ. 9.02 లక్షల రూపాయలను అందజేయనున్నట్లు కంపెనీ ప్రకటించింది. పేదరికాన్ని చిన్నప్పుడు నుంచి అనుభవించిన పూర్ణిమ. బాగా చదివి మంచి ఉద్యోగం సాధించి తల్లిదండ్రుల కష్టాలను తీర్చే లక్ష్యంగా కృషి చేసింది. పేదరికం వెంటాడినా తాను అనుకున్న లక్ష్యం కోసం అహర్నిశలూ శ్రమించి ఉద్యోగం తెచ్చుకున్నందుకు తల్లిదండ్రులు ఆనందంతో హర్షం వ్యక్తం చేస్తున్నారు.

# స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్



కాణిపాకం ,ఫిబ్రవరి 1 స్వర్ణ సాగరం

స్వామివారిని దర్శించుకున్న జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్. కాణిపాకం శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దర్శించుకున్న చిత్తూరు జిల్లా శ్రీయుత కలెక్టర్ సుమిత్ కుమార్ ఐ.ఏ.ఎస్ కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థప్రసాదాలు శేషవస్త్రం అందజేసిన దేవస్థానం ఈ.వో పెంచల కిషోర్ , ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సూపర్డెంట్లు కోదండపాణి, వాసు, ఐరాల ఎమ్మార్వో, కాణిపాకం ఎస్.ఐ. ధరణి ధర, తదితరులు ఉన్నారు.

# మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి నేతృత్వంలో నూతన పింఛన్లు పంపిణీ

స్వర్ణ సాగరం. రామకుప్పం . ఫిబ్రవరి 1



రామకుప్పం మండల పరిధిలోని అన్ని పంచాయతీల్లో ఎన్టీఆర్ భరోసా నూతన పింఛను వృద్ధులకు వితంతువులకు వికలాంగులకు పెన్షన్ పంపిణీ కార్యక్రమం టిడిపి మండల అధ్యక్షుడు ఆనంద రెడ్డి నేతృత్వంలో తెలుగుదేశం పార్టీ నాయకులు ప్రారంభించారు ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో ఎన్నడూ లేనివిధంగా ఒకటో తారీకు అందించడం జరిగింది పేదల పాలిట ప్రభుత్వ అండగా ఉండి వారికి ఎప్పుడు సహాయ సహకారం అందిస్తున్నాయని ఇది మంచి ప్రభుత్వం అనిపించేందుకు ఇది చక్కటి ఉదాహరణ అని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చితాపతి మాజీ ఎంపీటీసీ టీవీ రవి మణి పద్మనాభ రెడ్డి మంజునాథ్ బాలు మురళి అక్బర్ సాబ్ మునిరెడ్డి శ్రీనాథ్ రెడ్డి లక్ష్మీనారాయణ రెడ్డి మంజునాథ్ నాయుడు తదితరులు పాల్గొన్నారు

# సూపర్ సిక్స్ పథకాలను అమలు చేస్తాం

### ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ

స్వర్ణ సాగరం ఓజిలి ఫిబ్రవరి 01:



ఎన్నికల సందర్భంగా టిడిపి అధినేత, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ పథకాలను తప్పకుండా అమలు చేస్తారని సూళ్లూరుపేట శాసన సభ్యురాలు నెలవల విజయశ్రీ పేర్కొన్నారు. మండలంలోని నెమళ్ళపూడి, ఎస్సీ కాలనీలలో టిడిపి నాయకుడు కొప్పల మునిరాజా ఆధ్వర్యంలో లబ్ధిదారులకు సామాజిక భరోసా పింఛన్ లను శనివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన సూపర్ సిక్స్ హామీలను సీఎం త్వరలోనే అమలు చేస్తారన్నారు. రాష్ట్ర ప్రజలు టిడిపి ప్రభుత్వం పై నమ్మకంతో ఎన్నికలలో అత్యధిక మెజారిటీతో ఎమ్మెల్యేలను గెలిపించడం జరిగిందన్నారు. ప్రజల నమ్మకం ను ముఖ్యమంత్రి ఎప్పుడు ఒమ్ము చేరని తెలిపారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికలలో ఇచ్చిన హామీలపై చర్చిస్తూ అమలు చేసేందుకు అన్ని ప్రయత్నాలను అధికారులతో చర్చిస్తూ ఉన్నారని తెలిపారు. రాష్ట్ర పరిస్థితి మెరుగు పడగానే అన్ని పథకాలను అమలు చేసి ప్రజల ఆదరాభిమానాలను చూరగుంటామని చెప్పారు. ప్రతిపక్షాలు లేనిపోని ఆరోపణలు చేస్తూ ప్రభుత్వంపై బురదచల్లుతున్నారని ఏద్దేవ చేశారు. సుళ్ళూరుపేట నియోజకవర్గంలో రూ.22 కోట్లతో సిసి రోడ్లను నిర్మించడం జరుగుతుందన్నారు. పల్లెల్లో అభివృద్ధి పనులను ముమ్మరం చేశామని తెలియజేశారు. గ్రామ పంచాయతీల అభివృద్ధికి ప్రభుత్వం నిధులు మంజూరు చేస్తుందన్నారు. గ్రామానికి చెందిన సర్పంచ్ ఖాదర్ బాషా ఎమ్మెల్యే సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. సర్పంచ్ టిడిపిలో చేరడంతో గ్రామ నాయకులు సంతోషం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు సామాజిక భరోసా పింఛన్లను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిడీవో విజయలక్ష్మి, మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం, నాయకులు నెలవల రాజేష్, 786 రఫీ, పార్థసారథి, టిడిపి మండల పార్టీ అధ్యక్షులు గుజ్జలపూడి విజయ్ కుమార్ నాయుడు, ఉపాధ్యక్షులు దువ్వూరు శ్రీనివాసులు రెడ్డి, మహిళా అధ్యక్షురాలు కూచివాడ పవిత్ర రెడ్డి, మాజీ సహకార సంఘం అధ్యక్షులు కనుమూరు గోపాల్ రెడ్డి, ఎద్దుల ధనంజయ రెడ్డి, సాగు నీటి సంఘం అధ్యక్షులు బచ్చుల రవీందర్ రెడ్డి, కుప్పల ముని రాజా, ప్రకాష్ శెట్టి, షేక్ ఖలీల్, పురుషోత్తమ రాజు, గిద్దలూరు భాస్కర్ రెడ్డి, ఎస్ఐ స్వప్న తదితరులు పాల్గొన్నారు.

# శ్రీను కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలి

### కాంగ్రెస్ నాయకులు నాగరాజు

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 01



డోర్నకల్ మాజీ వార్డ్ మెంబెర్ రెడ్డబోయిన శ్రీను కు సహాయం చేసేందుకు దాతలు ముందుకు రావాలని డోర్నకల్ కాంగ్రెస్ నాయకులు మామిడి నాగరాజు విజ్ఞప్తి చేశారు. గత నాలుగు రోజుల క్రితం శ్రీను కు బ్రెయిన్ స్ట్రోక్ రావడంతో హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో చేర్పించడం జరిగిందని తెలిపారు.. సర్జరీ చేసేందుకు వైద్యులు పది లక్షల రూపాయలు పైగా ఖర్చువుతుందని తెలపడంతో నిరుపేదలైన శీను కుటుంబ సభ్యులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బ్రతుకుతెరువు కోసం మెడికల్ షాప్ లో పనిచేస్తూ జీవనం సాగిస్తున్నారనీ అయన కు ఇద్దరు కుమార్తెలు ఉన్నట్లు నాగరాజు తెలిపారు. దాతలు స్నేహితుల సహాయంతో 50వేల రూపాయలు పైగా సమకూర్చినట్టు నాగరాజు చెప్పారు . మరి కొంతమంది దాతలు ముందుకు రావాలని 9985977876 నెం కు ఫోన్ పే ద్వారా ఆర్థిక సాయం చేసి రెడ్డబోయిన శ్రీను ప్రాణాలు కాపాడాలని వేడుకున్నారు.

# "బిసి కార్పొరేషన్ రుణాలకోసం" దరకాస్తు చేసుకోండి



### ఫిబ్రవరి 7 చివరి గడువు

### నెల్లూరు జిల్లా వన్య కుల అగ్నికుల క్షత్రీయ సంఘం

### జాయింట్ సెక్రటరీ' వేగూరు' విజ్ఞప్తి

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబవరి 1

బిసి కార్పొరేషన్ ద్వార స్వయం ఉపాది రుణాల కోసం మండలంలోని పల్లె పల్లె కాపు వన్నె కాపు వన్నెరెడ్డి వన్యకుల అగ్నికులక్షత్రీయ కులాలకు చెందిన వారు ఫిబ్రవరి 7వ తేదీలోగా ఆన్ లైన్ ద్వార దరకాస్తు చేసుకొని ప్రయోజనం పొందాలని ఆ సంస్థల సంయుక్త కార్యదర్శి వేగూరు శ్రీనివాసులు విజ్ఞప్తి చేశారు. ఇతర వివరాలకు ఈ క్రింది ఫోన్ నెంబరు సంప్రదించాలని కోరారు 9949960737

# బాధిత కుటుంబాన్ని పరామర్శ

### మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 01



డోర్నకల్ మండలం చాపలతండ గ్రామానికి చెందిన గుగులోతు భాద్యా నాయక్, ఇటీవల మరణించడం జరిగింది. విషయం తెలుసుకున్న మాజీ మంత్రి ఎమ్మెల్సీ సత్యవతి రాథోడ్, శనివారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబ సభ్యులు మాజీ జెడ్పిటిసి గుగులోతు దేవిక శంకర్, ను పరామర్శించారు.వారి వెంట బిఆర్ఎస్ నాయకులు మన్యు ప్యాట్నీ, మాజీ కౌన్సిలర్ శరత్, మాజీ సర్పంచ్ పాండు నాయక్, మాజీ ఉప సర్పంచ్ మోహన్, మధు, బాలు, కోటేష్, బోడా శ్రీను,బాధే నాగయ్య,తదితరులు ఉన్నారు

# "కేంద్ర బడ్జెట్" రాష్ట్రానికి 'ఆశాజనకం'



### సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి

తోటపల్లిగూడూరుస్వర్ణ సాగరం ఫిబ్రవరి 1

కేంద్రం ఆర్థిక మంత్రి నిర్మలా శీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ మన రాష్ట్రానికి ఎంతో ఆశాజనకమని సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ముంగల దొరువు సౌత్ ఆములూరు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు జరిపారు పించన్ల పంపిణీ జరిపారు. ఈసందర్భంగా తన సహజ ధోరణిలో ఎన్ డి ఎ కూటమి ద్వార అమలవుతున్న అభివృద్ధిని వివరించారు పించన్ల పెంపు టిడిపికే సాధ్యమన్నారు. కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి మేలు జరిగిందన్నారు మధ్య పేద వర్గాలకు ఉద్యోగులకు ప్రయోజనం చేకూరిందన్నారుఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి కార్యదర్శి బొమ్మి సురేంద్ర కోడూరు శ్రీనివానులరెడ్డి చావా కోటయ్య నాయుడు గోపాలయ్య నాయుడు రమేష్ నాయుడు గుడ్లూరు వెంకయ్య నాయుడుమొగిలి గుంట పోతన వెంకన్నపాలెం సాగునీటి సంఘం అధ్యక్షులుచింతా సీతారామయ్యటిడిపి నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# శ్రీను కు సహాయం చేయండి ప్రాణాలను కాపాడండి..

### మైనార్టీ నాయకులు ఖాదర్ బాబా

స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 01



మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రెడ్డబోయిన శ్రీనివాస్, బ్రెయిన్ స్ట్రోక్ తో, హైదరాబాద్ ఏఐజి హాస్పిటల్ లో ప్రాణాపాయ స్థితిలో ఉండడంతో హాస్పిటల్ ఖర్చులు సుమారు 10 లక్షలు పైగా కావడంతో దాతలు ముందుకు రావాలని డోర్నకల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు ఖాదర్ బా బా, విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 15, సంవత్సరాల నుండి రెడ్డబోయిన శ్రీనివాస్ ,కాంగ్రెస్ పార్టీ బలోపేతం కోసం హర్షణీయలు పనిచేశారని గుర్తు చేశారు .. ప్రస్తుతం చావు బతుకుల మధ్య పోరాటం చేస్తున్న రెడ్డబోయిన శ్రీనివాస్,ను కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు మంచి మనసున్న దాతలు ముందుకు వచ్చి రెడ్డబోయిన శ్రీను రమాదేవి, ఫోన్ పే నెంబర్ 9963990780, ద్వారా సహాయం చేయాలని రెడ్డబోయిన శ్రీని వాస్ హాస్పిటల్ ఖర్చులు నిమిత్తం 10 లక్షల పైగా అవుతున్నాయని రెడ్డబోయిన శ్రీనివాస్, అర్థిక పరిస్థితిని, స్థానిక ఎమ్మెల్యే ఎంపీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లాలని కోరారు..

# రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

స్వర్ణ సాగరం కుప్పం న్యూస్ ఫిబ్రవరి 1 :



కుప్పం మండలం మటార్లపల్లి గ్రామంలో శనివారం కుప్పం నియోజకవర్గ టిడిపి విస్తరణ విభాగ కమిటీ అధ్యక్షులు డాక్టర్ సురేష్ బాబు భూమి పూజ చేసి రోడ్డు నిర్మాణపు పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన విధంగా కుప్పం అభివృద్ధికి కట్టుబడి ఉన్నారని తెలిపారు. ఇందులో భాగంగా నియోజకవర్గ కేంద్రమైన కుప్పం పట్టణ పరిధిలో, నియోజకవర్గ పరిధిలోని పలు గ్రామాలలో ఇప్పటికే అభివృద్ధి కార్యక్రమాలు మొదలైందని అన్నారు. పలుచోట్ల రోడ్డు నిర్మాణాలు, మరమ్మతులు, బోరు బావులు తవ్వించడం, ప్రత్యేకంగా పట్టణ పరిధిలో రోడ్డు విస్తరణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేయడం వంటివి జరిగాయి అన్నారు. ఇందులో భాగంగానే మటార్లపల్లి గ్రామంలో సైతం సీసీ రోడ్డు నిర్మాణపు పనులు ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర టిడిపి నాయకులు డాక్టర్ వెంకటేష్, మండల టిడిపి అధ్యక్షులు ప్రేమ్ కుమార్, క్లస్టర్ ఇంచార్జ్ మహేంద్ర బాబు, విస్తరణ విభాగ కమిటీ సభ్యులు కన్నన్, రాజారామ్, తెలుగు యువత రాష్ట్ర కార్య నిర్వాహక కార్యదర్శి చెక్కునత్తం మణి, యూనిట్ ఇంచార్జ్ సుబ్రమణి, స్థానిక పార్టీ అధ్యక్షులు మురళి, బూత్ ఇంచార్జ్ జయప్ప, నాగరాజు, నాయకులు జెకె సంతోష్, వసనాడు సుబ్బు, బాలాజీ, ప్రభు తదితరులు పాల్గొన్నారు.

# త్రాగునీటి సమస్యను తీర్చిన ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కు ధన్యవాదాలు తెలిపిన... దళితవాడ ప్రజలు..

స్వర్ణ సాగరం న్యూస్ కుప్పం ఫిబ్రవరి 1

కుప్పం మున్సిపాలిటీ కొత్తపేట 14 వార్డులో దాహం తీర్చిన తేదాపా నాయకులు. వివరాలలోకి వెళితే 14 వార్డు లోని దళితవాడ, కుర్మయిపురంలోని ప్రజలు త్రాగటానికి నీరు లేక తీవ్ర ఇబ్బందిగా ఉండేది. ఈ విషయాన్ని స్థానిక నాయకులు గౌరవ ఎమ్మెల్సీ డాక్టర్ కంచర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకువెళ్లడంతో వెంటనే వెంటనే స్పందించిన ఎమ్మెల్సీ మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ రావు నీటి సమస్య తీర్చాలని ఆదేశాలు ఇవ్వడంతో. మునిసిపల్ సిబ్బంది నూతన నీటి కొళాయిలు బిగించి ప్రజలకు త్రాగునీరు అందించడంతో దళిత వాడ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు మాట్లాడుతూ నారా చంద్రబాబు నాయుడు గారి ఆశీర్వాదంతో ప్రతి ఇంటికి మంచి నీటి



కొళాయి వేయించి. శాశ్వతంగా నీటి సమస్య లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. స్థానిక ప్రజలు ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ కి ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం కి మరియు తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు రాజ్ కుమార్, సతేంద్ర శేఖర్, కొత్తపేట ఇంచార్జ్ ముఖేష్ కి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో తేదాపా నాయకులు రాష్ట్ర టిఎన్ఎస్ఎఫ్ ఉపాధ్యక్షులు మునెప్ప 15వ పార్టీ అధ్యక్షులు సుకుమార్ ,బూతు ఇంచార్జ్ రాహుల్, మనోహర్, నవీన్, వాటర్ మెన్ భరత్ పాల్గొన్నారు..

# కేంద్ర బడ్జెట్‌లో ఏపీకి అన్యాయం

## మడకశిర నియోజకవర్గం వైస్సార్సీపీ ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప

గుడిబండ స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01

ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు,పవన్ సాధించిందేమిటి? పోలవరం ప్రాజెక్టు లక్ష్యం దెబ్బతింటున్నా కూటమి నాయకులకు పట్టదా వ్యవసారంగానికి ఊతమిచ్చే ప్రకటన ఏది? బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకురండి. కేంద్రం ప్రవేశ పెట్టిన బడ్జెట్‌లో ఆంధ్రప్రదేశ్‌కు అన్యాయం జరిగిందని వైసీపీ మడకశిర నియోజకవర్గం ఇంచార్జ్ ఎస్ ఎల్ ఈరలక్కప్ప తెలిపారు. ఈ మేరకు ఆయన



ఓ ప్రకటన విడుదల చేశారు. వ్యవసాయ రంగానికి ఊత మిచ్చేలా ఎలాంటి ప్రకటన చేయకపోవడం బాధాకరమని తెలిపారు. ఆంధ్రప్రదేశ్‌కు జీవనాడిగా ఉన్న పోలవరం ప్రాజెక్టును 41.15 మీటర్ల వరకు నీరు నిలిపేలా నిర్మాణం చేయనున్నట్లు కేంద్రం స్పష్టం చేసినా కూటమి నాయకులు మాట్లాడకపోవడం దారుణమన్నారు. కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడడానికి ఏపీ, బీహార్ ఎంపీలే కీలకమని పేర్కొన్నారు. ఇలాంటి తరుణంలో బీహార్‌కు ఒకలా.. ఆంధ్రప్రదేశ్‌కు ఒకలా బడ్జెట్ కేటాయింపులు ఉన్నాయని తెలిపారు. ఏపీకి కొత్త ప్రాజెక్టులు సాధించుకోవడంలో సీఎం చంద్రబాబు వైఫల్యం చెందారని అన్నారు. బీహార్‌లో నితీష్‌కుమార్ సారథ్యంలోని జేడీయూ, బీజేపీ భాగస్వామ్య ప్రభుత్వం ఉందన్నారు. ఈ ఏడాదిలోనే అక్కడ అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో బీహార్‌కు కేంద్ర బడ్జెట్‌లో వరాలు కురిపించారని పేర్కొన్నారు. ఎన్డీయే భాగస్వాములుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్‌లు సాధించింది ఏమిటో ఆత్మపరిశీలన చేసుకోవాలన్నారు. ఇప్పటికైనా బీహార్‌ను స్ఫూర్తిగా తీసుకుని కేంద్రంపై ఒత్తిడి తీసుకొచ్చి ఏపీ ప్రయోజనాలు కాపాడాలని సూచించారు.

# అవ్వ -తాతలకు ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీ చేసిన ఎమ్మెల్యే ఎమ్ ఎస్ రాజు మడకశిర తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి.



మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01

టీటీడీ బోర్డు మెంబర్ ,ఎమ్మెల్యే ఎమ్మెస్ రాజు , రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు ,మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి మడకశిర మండలం అర్ అనంతపురం, చత్రం పంచాయతీ సి రంగాపురం, అయ్యవారిపల్లి గ్రామంలో శనివారం ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రత పెన్షన్ పంపిణీ టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేయడం జరిగింది. ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పెన్షన్లను పంపిణీ చేయడంతో పెన్షన్ లబ్ధిదారులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఎమ్ ఎస్ రాజు మాట్లాడుతూ పేదల కళ్ళల్లో ఆనందం చూడాలన్నదే చంద్రబాబు నాయుడు లక్ష్యమన్నారు. వలస కూలీలు ఇబ్బందులు పడకూడదనే 3 నెలల పింఛన్ ఒకేసారి ఇస్తున్నామన్నారు. భర్త చనిపోయిన మహిళలకి వెంటనే ఫించన్ అందిస్తున్నామన్నారు. వైసీపీ హయాంలో పింఛను కోసం నెలలు తరబడి కార్యాలయాలు చుట్టూ తిరిగేవారనీ, నేడు స్పాట్ పింఛన్లు అందించడం మంచి పరిణామమని చెప్పారు. దేశంలోనే ఎక్కువ మొత్తంలో పింఛన్ ఇస్తున్న ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వం అని అన్నారు. రాష్ట్రం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ పింఛన్లు పెంచి ఇస్తున్నామన్నారు. పేదల్ని ఆర్థికంగా బలోపేతం చేసేందుకు తమ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ లక్ష్మీనారాయణ క్లస్టర్ ఇంచార్జిలు నరేష్ కన్నా, నాగరాజు, మాజీ సర్పంచ్ జైపాల్, టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్రపతి భవన్లోగణతంత్రవేడుకలకుసహకరించిన ఎమ్మెల్యేకు గోపిరెడ్డి దంపతులు కృతజ్ఞతలు

తోటపల్లి గూడూరు స్వర్ణ సాగరం ఫిబ్రవరి 1



ఇటీవలి గణతంత్ర వేడుకలకు విజయవాడ రాష్ట్రపతి భవన్ వెళ్లేందుకు సహకరించిన సర్వేపల్లి శాసనసభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డికి విలుకానిపల్లి సర్పంచ్ గోపిరెడ్డి పావని ఆమె భర్త పంచాయతీరాజ్ చాంబర్ ప్రతినిధి గోపిరెడ్డి వెంకటేశ్వర్లు కృతజ్ఞతలు తెలియ జేశారు గ్రామంలో సర్పంచ్ గాచేసిన అభివృద్ధి పనులను దృష్టిలో పెట్టుకొని ఎంతో విశ్వాసంతో విజయవాడ లోని రాష్ట్రపతి భవన్లో గణతంత్ర వేడుకలకుహాజరయ్యే విధంగా సిఫారసు చేసిన ఎమ్మెల్యేకు తాము రుణపడి ఉంటామని గోపిరెడ్డి దంపతులు స్పష్టం చేశారు

# కేంద్ర బడ్జెట్ ద్వారా రాష్ట్రానికి ఒరిగింది ఏమి లేదు

## సి డబ్ల్యూ సి మెంబెర్ రఘువీరారెడ్డి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01




ప్రస్తుత బడ్జెట్ లో రాష్ట్రానికి నిధులు రాబట్టడంలో కూటమి ప్రభుత్వం వైఫల్యం చెందినదని సి డబ్ల్యూ సి మెంబర్ రఘువీర అన్నారు. కూటమి ఎంపీల బలంతో కేంద్ర ప్రభుత్వం నడుస్తుంది అని గొప్పలు చెప్పుకోవడంతోనే సరిపోయిందని బీహార్ రాష్ట్రానికి కేటాయించిన మేర కూడా రాష్ట్రానికి నిధులు సాదించలేక పోయిందని ఎద్దేవా చేసారు. ఈ బడ్జెట్ ద్వారా మన రాష్ట్రానికి ఒరిగిందేమి లేదని పెదవి విరిచారు. కానీ బీహార్ విషయానికి వస్తే బీహార్‌లోని గ్రీన్‌ఫీల్డ్ విమానాశ్రయాల అభివృద్ధికి నిధులు, పాట్నా విమానాశ్రయం బిహ్తాలోని బ్రౌన్‌ఫీల్డ్ విమానాశ్రయ విస్తరణ, పశ్చిమ కోషి నీటిపారుదల ప్రాజెక్టుకు ఆర్థిక సహాయం, బీహార్‌లోని రైతులకు ప్రయోజనం చేకూర్చే మఖానా ఉత్పత్తి, ప్రాసెసింగ్ మరియు మార్కెటింగ్‌ను పెంచడానికి మఖనా బోర్డు ఏర్పాటు, ఫుడ్ ప్రాసెసింగ్‌ను ప్రోత్సహించడానికి, రైతుల ఆదాయాన్ని పెంచుతూ ఉపాధి కలిపించడానికి నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఏర్పాటు వంటి వాటి కోసం నిధుల కోసం కేటాయింపు జరిగిందని మాజీ మంత్రి రఘువీరారెడ్డి అన్నారు.

# మడకశిర ఎమ్మెల్యేను కలిసిన శాప్ చైర్మన్

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01



ఆంధ్రప్రదేశ్ స్పోర్ట్స్ అథారిటీ(శాప్) చైర్మన్ అనిమిని రవి నాయుడు మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్ .రాజుని అనంతపురం లోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ లో శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతపురం పర్యటనలో ఉన్న శాప్ చైర్మన్ ఎం.ఎస్.రాజుని కలిసి శాప్ వివరాలను వెల్లడించారు. రాష్ట్రంలో క్రీడాభివృద్ధికి తీసుకుంటున్న పలు కార్యక్రమాలను వివరించారు. ఎం.ఎస్.రాజుకి శాలువా కప్పి, పూల బొకే ఇచ్చి అభినందించారు. ఉమ్మడి అనంతపురం జిల్లాలో క్రీడాభివృద్ధికి సహకరించాలని శాప్ చైర్మన్ కోరారు. దీనిపై ఎం.ఎస్.రాజు సానుకూలంగా స్పందించారు.

# విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించే ధర్నాను జయప్రదం చేయండి

## : వసీమ్ బేగ్

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01

ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా విజయవాడ ధర్నా చౌక్ లో నిర్వహించే ధర్నాను జయప్రదం చెయ్యాలని వసీమ్ బేగ్ ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు అన్నారు. ఈ నెల 5 వ తేదీన అనగా బుధవారం రోజు ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో విజయవాడ ధర్నా చౌక్ లో వక్ఫ్ బోర్డు సవరణ బిల్లుకు వ్యతిరేకంగా నిర్వహించే ధర్నాకు వేలాదిగా ముస్లిం



మైనారిటీలు విజయవాడ కు తరలి వెళ్లి ముస్లిం ఐక్యవేదిక ఆధ్వర్యంలో నిర్వహించే ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వైస్సార్సీపీ ముస్లిం ఐక్యవేదిక మడకశిర నియోజకవర్గ అధ్యక్షులు వసీమ్ బేగ్ మాట్లాడుతూ జేపీసీ కమిటీ 3 కోట్ల మంది ముస్లిమ్ లు వక్ఫ్ సవరణ బిల్లుకు వ్యతిరేకించిన మన ముస్లిం మైనారిటీల అభిప్రాయాలను ఏ మాత్రం పట్టించుకోకుండా వక్ఫ్ సవరణ బిల్లుకు ఆమోదించడానికి ముస్లిం ఐక్యవేదిక గా తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. అదేవిధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కూడా పార్లమెంట్ సమావేశాల్లో ప్రవేశపెట్టే ఈ బిల్లును వ్యతిరేకంగా ఓటు వేసి ముస్లిం మైనారిటీలకు అండగా నిలవాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకి ముస్లిం ఐక్యవేదిక తరపున మరియు ముస్లిం మైనారిటీల తరపున కోరుతున్నామన్నారు.

# పశు గణన తనిఖీ చేసిన డా నాగేశ్వర రావు



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 01

డోర్నకల్ మండలంలో పశుగణన కార్యక్రమాలు జరుగుతున్న పెరుమండ్ల సంకీస , చిలుకోడు, బురుగుపాడు, ఉయ్యాలవాడ, డోర్నకల్ గ్రామాలను డా. నాగేశ్వర రావు, ఆకస్మికంగా తనిఖీ చేసి ఎన్యుమారెటర్లకు పలు అంశాలపై సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా ఎనుమారటర్లు గత 10 రోజులుగా ఆన్లైన్ ఆప్ లో వస్తున్న వివిధ సాంకేతిక సమస్యల గురించి డాక్టర్ కు పిర్యాదు చేసారు. ఆప్ లో రెడ్ సిగ్నల్ ఉండటం వలన డేటా ఎంట్రీ చేసిన స్టోరేజ్ అవడం లేదని తెలిపారు. ఇట్టి విషయాన్ని డిస్ట్రిక్ట్ నోడల్ అధికారి దృష్టికి తీసుకువెళ్తానని డా. నాగేశ్వర రావు, వారితో అన్నారు. ఈ కార్యక్రమంలో లైవెస్టాక్ అసిస్టెంట్ చంద్రయ్య, ఎనుమారెటర్లు రజనీ, అశోక్, దేవి, స్రవంతి, వీరలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు

# ఉత్తమ అంగన్వాడీ ఆయాకు సన్మానం



స్వర్ణసాగరం డోర్నకల్ ఫిబ్రవరి 01

డోర్నకల్ మండలం ఉయ్యాలవాడ సెక్టర్, పరిధిలో ఉన్న దుబ్బతండ అంగన్వాడి లో విధులు నిర్వహిస్తున్న ఆయా, హేల్పర్ అజ్మీర నాగమణి సేవలను గుర్తించి గణతంత్ర దినోత్సవం సందర్భంగా, ఉత్తమ ఆయాగా ప్రశంస పత్రం రావడం తో ఉయ్యాలవాడ సెక్టార్ కు చెందిన నాగమణి నీ ఘనంగా శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు..ఈ సందర్భంగా అంగన్వాడి సూపర్వైజర్ శారద మాట్లాడుతూ.. అంగన్వాడి సెంటర్ కు వచ్చే పిల్లలను , మరో తల్లిగా అయా అజ్మీర నాగమణి, చూసుకుంటుందన్నారు.. అజ్మీర నాగమణి సేవకు గుర్తింపుగా కలెక్టర్ చేతుల మీద ప్రశంస పత్రం అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. ముందు భవిష్యత్తులో నాగమణి సేవలు అంగన్వాడి సెంటర్ కు అవసరమని తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు ఆయాలు పాల్గొన్నారు

# క్రీడాకారులకు కొద్దిపాటి ఆర్థిక సహాయం చేసిన చీరాల పట్టణ అధ్యక్షుడు గజవల్లి శ్రీనివాసరావు



చీరాల, స్వర్ణసాగరం

చీరాల పట్టణ అధ్యక్షులు గజవల్లి శ్రీనివాసరావు 22వ వార్డు లో వాలీబాల్ కోర్ట్ మరమ్మత్తుల కోసం ?20,000 విరాళంగా అందజేశారు. ఈ నిధులను గ్రౌండ్ వర్క్, లైటింగ్, నెట్స్ వంటి అభివృద్ధి కార్యక్రమాలకు వినియోగించనున్నారు.ఈ విరాళాన్ని చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య చేతుల మీదగా అందజేయడం జరిగింది 22వ వార్డు ఇంచార్జ్ కిరణ్ కుమార్ కు అందజేశారు.ఈ సందర్భంగా క్రీడాకారులు ఆనందం వ్యక్తం చేస్తూ, క్రీడా అభివృద్ధికి చేయూతనిచ్చిన గజవల్లి శ్రీనివాసరావు కి చీరాల శాసనసభ్యులు మద్దులూరి మాల కొండయ్యకు కృతజ్ఞతలు తెలిపారు.

# ఎంపీయూపీ స్కూలు, అంగన్వాడీని ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మెల్యే



## విద్యార్థుల సమస్యలపై ఆరా తీసిన ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి

మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 01

శ్రీ రంగాపురంలోని ఎం.పీ.యూ.పీ పాఠశాలను, అంగన్వాడీ కేంద్రాన్ని ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, మధ్యాహ్న భోజనం, విద్య, ఇతర వసతులపై ఎమ్మెల్యే ఆరా తీశారు. విద్యార్థులతో మాట్లాడి తమ సమస్యలు తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే ఆహారంలో నాణ్యత లోపించకుండా ఉపాధ్యాయులు అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా చూడాలని ఆదేశించారు. అంగన్వాడీలో చిన్నారులు, బాలింతలతో మాట్లాడి వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# శివయ్య సేవలో మంత్రులు అనగాని, ఆనం



శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం

శ్రీకాళహస్తిలో వెలసిన పార్వతీ సమేత పరమేశ్వరుని శనివారం రాష్ట్ర మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి దర్శించుకున్నారు. శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి, ఆలయ కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి వీరికి దక్షిణ గోపురం వద్ద సంప్రదాయబద్ధంగా స్వాగతం పలికి ప్రత్యేక దర్శన ఏర్పాట్లు చేశారు. దర్శనానంతరం మృత్యుంజయస్వామి సన్నిధిలో ఆలయ పండితులు ఆశీర్వచనం ఇచ్చారు. అదేవిధంగా స్వామి అమ్మవార్ల జ్ఞాపిక, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్, ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, యాదవ కార్పొరేషన్ అధ్యక్షులు నరసింహయాదవ్ తదితరులు పాల్గొన్నారు. కాగా స్వామి అమ్మవార్ల దర్శనం తరువాత మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి, స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి కలసి అన్నదానం సత్రం పరిశీలించారు. అన్నదానం నిర్వహణపై భక్తుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు.

# కొత్తపేట ప్రజల దాహార్తిని తీర్చిన టీడీపీ నాయకులు



కుప్పం నియోజకవర్గం, ఫిబ్రవరి01,, : కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని కొత్తపేట 14వ వార్డులో ప్రజల దాహార్తిని స్థానిక టీడీపీ నాయకులు, మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో తీర్చారు. 14వ వార్డు దళితవాడ కుర్మాయిపురంలో ప్రజలకు తాగునీటి సౌకర్యం లేదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్సీ, కుప్పం నియోజకవర్గ టీడీపీ సమన్వయ కమిటీ అధ్యక్షుడు డా.కంచెర్ల శ్రీకాంత్ దృష్టికి తీసుకెళ్లడంతో, వెంటనే స్పందించిన ఆయన కమిషనర్ శ్రీనివాసరావుకు విషయం తెలిపారు. దీంతో కమిషనర్ యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టి కొత్తగా తాగునీటి కొళాయిలను ఏర్పాటుచేసి ప్రజలను తాగునీటిని అందించారు. దీంతో ఆ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తంచేశారు. ఈ సందర్భంగా పలువురు టీడీపీ నాయకులు మాట్లాడుతూ, రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి ఆదేశాలమేరకు త్వరలోనే ఇంటింటికీ తాగునీటి సౌకర్యం కల్పిస్తామని హామి ఇచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ డా.కంచెర్ల శ్రీకాంత్, ఆర్టీసీ ఉపాధ్యక్షుడు పీఎస్ మునిరత్నం, రాజ్ కుమార్, సత్యేంద్ర శేఖర్, అప్పులకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మునెప్ప, సుకుమార్, రాహుల్, మనోహర్, నవీన్, వాటర్ మెన్ భరత్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలి



( నాగలాపురం) ఫిబ్రవరి 1: మోటార్ బైక్ నడిపి ప్రతి వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా వాడాలని ద్విచక్ర వాహనదారులకు ఎస్సై సునీల్ హెచ్చరించారు శనివారం నాగలాపురం మండల పరిధిలో ద్విచక్ర వాహనదారులకు హెల్మెట్ వల్ల కలిగే మేలు గురించి అవగాహన కల్పించడం జరిగింది అదేవిధంగా ద్విచక్ర వాహనాలు హెల్మెట్ లేకుండా నడిపి ప్రమాదం జరిగినప్పుడు ప్రాణాలు పోయే పరిస్థితి రాకుండా హెల్మెట్ ధరిస్తే ప్రాణ రక్షణ పొందవచ్చు అని అన్నారు ఈ కార్యక్రమంలో నాగలాపురం పోలీస్ సి బ్బందులు వాహనదారులు పాల్గొన్నారు

# డి యస్ పి ని కలిసిన అమరావతి ఆసుపత్రి యజమాని,

గూడూరు, ఫిబ్రవరి 1,: గూడూరు డిఎస్పీ ని మర్యాదపూర్వకంగా కలిసిన అమరావతి హాస్పిటల్స్ అధినేత. ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన గూడూరు సబ్ డివిజనల్ అధికారి (డిఎస్పీ) గీతా కుమారి ని వారి కార్యాలయము నందు మర్యాదపూర్వకంగా కలిసి పూలబుకే ఇచ్చి శాలువాతో సన్మానించిన గూడూరు పట్టణానికి చెందిన అమరావతి హాస్పిటల్స్ అధినేత డాక్టర్ కె రమణయ్య నిర్మల దంపతులు.

# కందులు కొనుగోలు కేంద్రాన్ని ,పీఏసీ గోడౌన్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే ఎం.ఎస్.రాజు, మరియు తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ తిప్పేస్వామి





మడకశిర స్వర్ణ సాగరం ఫిబ్రవరి 1

ఆర్.అనంతపురంలో నిర్మించిన కందుల కొనుగోలు కేంద్రాన్ని మడకశిర శాసనసభ్యులు, టీటీడీ పాలకమండలి సభ్యులు ఎం.ఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ప్రారంభించారు. రైతులు పండించే కందులను మద్దతు ధరకు కొనుగోలు చేసేందుకు అవసరమైన ఏర్పాట్లపై ఎమ్మెల్యే ఆరా తీశారు. రైతులకు ఉపయోగకరంగా ఈ కొనుగోలు కేంద్రం ఉపయోగపడాలని కొనుగోలు కేంద్రం అధికారులను ఆదేశించారు. రైతులకు నష్టం వచ్చేలా కాకుండా, లాభాలు వచ్చేలా దానికి అనుగుణంగా అధికారులు రైతులను సమన్వయం చేసుకోవాలని కోరారు. అదేవిధంగా నూతనంగా నిర్మించిన పీఏసీ గోడౌన్ ను కూడా ఎం.ఎస్.రాజు, తిప్పేస్వామి ప్రారంభించారు. అనంతరం గోడౌన్ లో పర్యటించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో కూటమి పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రిలోగా 25మందితో సేవా కమిటీ

## -మంత్రులు అనగాని, ఆనం

శ్రీకాళహస్తి, స్వర్ణసాగరం



శ్రీకాళహస్తీశ్వరస్వామి ఆలయంలో ఈ నెల 21 నుంచి వచ్చే నెల 6వ తేదీ వరకు నిర్వహించనున్న మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాలు బ్రహ్మాండంగా నిర్వహిస్తామని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, దేవదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి చెప్పారు. మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల నిర్వహణ కోసం త్వరలో 25మందితో సేవా కమిటీ వేయనున్నట్లు వారు తెలిపారు. శ్రీకాళహస్తి పురపాలక సంఘం కార్యాలయ సమావేశ మందిరంలో శనివారం స్థానిక శాసనసభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి అధ్యక్షతన మహాశివరాత్రి వార్షిక బ్రహ్మోత్సవాల నిర్వహణపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష జరిగింది. ఈ సమీక్షకు మంత్రులు అనగాని సత్యప్రసాద్, ఆనం రామనారాయణరెడ్డి హాజరయ్యారు. అధికారులతో సమీక్షించిన తరువాత వారు పాత్రికేయులతో మాట్లాడారు. శ్రీకాళహస్తిలో 13 రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలు ఎలాంటి లోటు లేకుండా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని వారు కోరారు. బ్రహ్మోత్సవాల నిర్వహణకు రూ.7కోట్లు బడ్జెట్ కేటాయిస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి భక్తుడు సంతృప్తి చెందేలా ఏర్పాట్లు జరుగుతాయన్నారు. బ్రహ్మోత్సవాలు 13 రోజుల పాటు భక్తులకు ఉచితంగా లడ్డు ప్రసాదం అందచేయనున్నట్లు మంత్రులు ప్రకటించారు. నిర్ణీత గడువులోగా ఆయా శాఖలు చేయాల్సిన పనులు పూర్తి చేయాలన్నారు. బహ్మోత్సవాల వేళ ప్రతి భక్తుడు సంతృప్తిసరంగా దేవుని దర్శించుకునే విధంగా ఏర్పాట్లు చేయాలన్నారు. మహాశివరాత్రి రోజున వాహనాల పార్కింగ్ స్థలం నుంచి ఉచిత బస్సుల ద్వారా ఆలయానికి భక్తులను చేరవేయడం జరుగుతుందన్నారు. పట్టణమంతా 450 సీసీ కెమెరాలు, ప్రత్యేక డ్రోన్ కెమెరాలతో పరివేక్షణ చేస్తూ... పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేస్తామన్నారు. ప్రశాంత వాతావరణంలో బ్రహ్మోత్సవాలు జరిగే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. క్యూ లైన్ లో వేచి ఉండే భక్తులకు తాగునీరు, పాలు, బిస్కెట్లు, ప్రసాదాలు అందచేస్తామన్నారు. బ్రహ్మోత్సవాల్లో 24, 25, 26 తేదీల్లో స్వామి, అమ్మవారిని దర్శించుకున్న మహిళా భక్తులకు జాకెట్లు, అమ్మ వారి పసుపు, కుంకుమ గాజులు వాయనం అందజేయడం జరుగుతుందన్నారు. పసిబిడ్డలు తప్పిపోవడం వంటి ఘటనలు జరగకుండా జీపీఎస్ జియో టాగ్ బ్యాండ్లు వేస్తామన్నారు. స్థానికులకు ఈ నెల 27వ తేదీన ఉచిత దర్శనం కల్పించడం జరుగుతుందన్నారు. శ్రీకాళహస్తీశ్వరునికి బ్రహ్మోత్సవాల సందర్భంగా పట్టువస్త్రాలు సమర్పణ కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును ఆహ్వానిస్తున్నామని వెల్లడించారు. బ్రహ్మోత్సవాలు లోపే సన్నిధివీధిలో మాస్టర్ ప్లాన్ లో మిగిలిపోయిన ఏకైక భవనాన్ని స్వాధీనం చేసుకొని పరిహారం చెల్లించే విధంగా నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. వాహనాల రాకపోకలకు ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రతిపాదించిన శివం టు శివం రోడ్డు భూసేకరణకు దేవాదాయ శాఖ నిధులు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సమీక్షలో దేవదాయ శాఖ కమిషనర్ రామచంద్ర మోహన్, తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డి, ఆలయ ఈవో బాపిరెడ్డి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రతీ ఒక్కరూ భక్తి మార్గాన్ని పాటించాలి







ఉమ్మడి నిజామాబాద్ జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 01 :బాన్సువాడ నియోజకవర్గంలో భక్తి భావన అధికంగా ఉన్నదని, కావున ప్రతీ ఒక్కరూ భక్తి మార్గాన్ని పాటించాలని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వ్యవసాయ సలహాదారులు, బాన్సువాడ శాసనసభ్యులు పోచారం శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా బాన్సువాడ పట్టణంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బాన్సువాడ పట్టణం నుండి శ్రీ జ్ఞాన సరస్వతి దేవి ఆలయం ( బాసర ) కి వెళ్ళుతున్న సరస్వతి స్వాముల మహా పాదయాత్రను పట్టణంలోని సరస్వతి ఆలయం వద్ద జెండా ఊపి ప్రారంభించారు. తదనంతరం ఆయన మాట్లాడుతూ మాలధారణ ఏదైనప్పటికీ భక్తి మార్గంలో నడవడం ముఖ్యమని, ఏ మాల ధరించినా మాలధారణ స్వాములు నిష్ఠ నియమాలను పాటించాలని పేర్కొన్నారు. మనప్రాంతంలో అయ్యప్ప స్వామి, హనుమాన్ స్వామి, శివ స్వామి, సేవాలాల్ స్వామి, వెంకటేశ్వర స్వామి, సరస్వతి స్వామి మాలధారణ ధరించడం చాలా పుణ్యమని అన్నారు. ఏ మాలధారణ స్వాముల పాదయాత్ర ఉన్నా తన సహకారం తప్పకుండా ఉంటుందన్నారు. ఈ పూజ కార్యక్రమంలో పోచారం శంభురెడ్డి, బాన్సువాడ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# కోట పట్టణంలో డబుల్ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే

## హర్షం వ్యక్తం చేసిన టిడిపి నాయకులు

## కోట అభివృద్ధి ధ్యేయం - షేక్ జలీల్ అహ్మద్



కోట : కోట పట్టణంలో డబుల్ రోడ్డు నిర్మాణానికి గూడూరు ఎమ్మెల్యే పాసిం సునీల్ లాంఛనంగా ప్రారంభించారు. కోట అడ్డరోడ్డు నుంచి గాంధీ బొమ్మ వరకు రెండు కోట్ల 60 లక్షల రూపాయలతో ఎమ్మెల్యే పాశం సునీల్ నిధులు నవంబర్ నెలలో మంజూరు చేశారు. అయితే నవంబర్ డిసెంబర్లో భారీ వర్షాలు కారణంగా వాయిదా పడుతూ వస్తున్న పనులను శనివారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం రాష్ట్రంలో వేల కోట్ల రూపాయలతో రోడ్ల నిర్మాణం చేపడుతుందన్నారు. కోట పట్టణంలో గత వైసిపి ప్రభుత్వం లో ఐదు సంవత్సరాలుగా ప్రధాన రహదారి సక్రమంగా లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలుగుదేశం పార్టీ నాయకులు తమ దృష్టికి తేవడం జరిగిందన్నారు. కోట టిడిపి నాయకులు అడిగిన వెంటనే నిధులు మంజూరు చేశామని త్వరలోనే ఈ రోడ్డు పూర్తవుతుంది అని పేర్కొన్నారు. పాటని అన్ని రకాల అభివృద్ధి చేయడానికి మండల నాయకులకు సహకరిస్తామన్నారు. ఈ సందర్భంగా జలీల్ అహ్మద్ మాట్లాడుతూ కోట అభివృద్ధి తమ ధ్యేయమని పేర్కొన్నారు. వాట్ అభివృద్ధికి ఎమ్మెల్యే పాశం సునీల్ అన్ని రకాలుగా సహకరిస్తున్నారని ఈ సందర్భంగా తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ తిరుపతి పార్లమెంటు మైనార్టీ సెల్ అధ్యక్షులు షేక్ జలీల్ అహ్మద్, నల్లపరెడ్డి జగన్మోహన్ రెడ్డి, నెల్లూరు మోహన్ రెడ్డి, పలగా టి భాస్కర్ రెడ్డి, ఎంపీటీసీ సంశుద్దిన్, ఎస్ కె బాబు, తీగల సురేష్, మద్రిపోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణసాగరం





# ఆ స్టార్ హీరోకు కూతురిగా, ప్రేయసిగా నటించిన కీర్తి సురేష్

సినీరంగంలో హీరోయిన్ కీర్తి సురేష్ కు మంచి క్రేజ్ ఉందన్న సంగతి తెలిసిందే. తెలుగు, తమిళం, మలయాళం భాషలలో ఎన్నో సూపర్ హిట్ చిత్రాల్లో నటించి మెప్పించింది. తెలుగులో మహానటి సినిమాతు ఉత్తమ నటిగా ఏకంగా జాతీయ అవార్డ్ అందుకుంది. ఇటీవలే బేబీ జాన్ సినిమాతో హిందీ సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టింది. కీర్తి సురేష్ తల్లిదండ్రులు ఇద్దరూ సినీరంగానికి చెందినవారే. ఆమె తండ్రి ప్రముఖ నిర్మాత కాగా.. తల్లి ఒకప్పటి నటి. బాలనటిగా ఇండస్ట్రీలోకి అడుగుపెట్టిన కీర్తి.. మలయాళంలో మూడు సినిమాల్లో చైల్డ్ ఆర్టిస్టుగా నటించింది. ఆ తర్వాత గీతాంజలి సినిమాతో హీరోయిన్ గా మారింది. తెలుగులో రామ్ పోతినేని సరసన నేను శైలజ సినిమాతో హీరోయిన్ గా పరిచయమైంది. ఆ తర్వాత టాలీవుడ్ ఇండస్ట్రీలో ఆమెకు ఆఫర్స్ క్యూ కట్టాయి. ఇదిలా ఉంటే.. ప్రస్తుతం టాప్ హీరోయిన్ గా దూసుకుపోతున్న కీర్తి.. చిన్నప్పుడు ఓ స్టార్ హీరోకు కూతురిగా నటించింది.ఆ తర్వాత కొన్నాళ్లకు అతడికే ప్రేయసిగా కనిపించింది. అగ్ర కథానాయికగా బిజీగా ఉన్న సమయంలో ఆ స్టార్ హీరో పిలిచి మరీ తనను అంకుల్ అని పిలవద్దని చెప్పారట. ఇంతకీ ఆ హీరో ఎవరో తెలుసా.. అతడే మలయాళీ నటుడు దిలీప్. 2002లో దిలీప్ హీరోగా నటించిన చిత్రం కుబేరన్. ఇందులో అతడు ముగ్గురు పిల్లల్ని దత్తత తీసుకుంటాడు. అందులో ఒకరు కీర్తి సురేష్. ఆ తర్వాత కొన్నాళ్లకు 2014లో వచ్చిన రింగ్ మాస్టర్ సినిమాలో దిలీప్ ప్రేయసిగా నటించింది. తాజాగా ఓ ఇంటర్వ్యూలో ఈ సినిమా గురించి ఆసక్తికర విషయాలను పంచుకుంది. దిలీప్ సరసన హీరోయిన్ గా నటించేందుకు ఎక్కువగా ఆలోచించలేదని.. చిన్నప్పటి నుంచి అతడిని చూస్తూనే ఉన్నానని.. అతడేమి మారలేదని.. ఇప్పటికీ అలాగే ఉన్నాడని తెలిపింది. రింగ్ మాస్టర్ మూవీలో తనే తన గర్ల్ ఫ్రెండ్ అని తెలియగానే పిలిచి మరీ ఓ మాట చెప్పారట. చిన్నప్పుడు అంకుల్ అని పిలిచేదానివి.. ఇప్పుడు అలా పిలవద్దు.. కావాలంటే చేట్ట (అన్నయ్య) అని పిలవమని చెప్పారట. దీంతో సరే చేట్ట అని పిలిచినట్లు గుర్తు చేసుకుంది.



# 59 ఏళ్ల వయసులో మూడో పెళ్లికి సిద్ధమైన స్టార్ హీరో?

బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లిక సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. ‘ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది’ అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది. కాగా, ఆమీర్ ఖాన్‌కు ఇప్పటికే రెండు వివాహాలైన విషయం తెలిసిందే. 1986లో రీనా దత్తాను ఆమీర్ పెళ్లి చేసుకున్నారు. ఈ జంటకు ఇద్దరు పిల్లలు ఐరా ఖాన్, జునైద్ ఖాన్ ఉన్నారు. ఐరాకు ఇటీవలే పెళ్లైంది కూడా. ఇక రీనా దత్తా %-% ఆమీర్ జంట 2002లో విడాకులు తీసుకున్నారు. ఆ తర్వాత 2005లో చిత్ర నిర్మాత అయిన కిరణ్‌రావును వివాహం చేసుకున్నారు. వీరికి ఒక కుమారుడు ఆజాద్ ఉన్నాడు. ఆ పిల్లాడు సరోసగీ ద్వారా జన్మించాడు. అయితే, కిరణ్ రావుతో కూడా ఆమీర్ విడాకులు తీసుకున్నాడు. 15 ఏళ్ల వివాహ బంధానికి 2021లో ముగింపు పలికారు. ఈ క్రమంలోనే మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ 59 ఏళ్ల వయసులో ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు టాక్ వినిపిస్తోంది.

# ఎన్టీఆర్, ప్రశాంత్ నీల్ ప్రాజెక్ట్ సెట్స్ మీదకి వెళ్లేది అప్పుడే.!

టాలీవుడ్ అగ్ర కథానాయకుడు యంగ్ టైగర్ ఎన్టీఆర్ ప్రస్తుతం ఫుల్ జోష్‌లో ఉన్న విషయం తెలిసిందే. గత ఏడాది దేవర సినిమాతో బ్లాక్ బస్టర్‌ను అందుకున్నాడు తారక్. కొరటాల శివ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రం బాక్సాఫీస్ వద్ద సూపర్ హిట్‌గా నిలవడమే కాకుండా వరల్డ్ వైడ్‌గా రూ.500 కోట్ల వసూళ్లను రాబట్టింది. అయితే ఈ సినిమా అనంతరం కన్నడ స్టార్ దర్శకుడు కేజీఎఫ్, సలార్ చిత్రాల ఫేమ్ ప్రశాంత్ నీల్ తో తారక్ సినిమా చేయబోతున్నాడు. ఎన్టీఆర్‌నీల్‌గా రానున్న ఈ సినిమాకు డ్రాగన్ అనే టైటిల్‌ను అనుకుంటున్నారు. ఇప్పటికే పూజ కార్యక్రమాలు పూర్తిచేసుకున్న ఈ చిత్రం షూటింగ్ ఎప్పుడు స్టార్ట్ చేస్తుందా ఎప్పుడు అప్‌డేట్‌లు వస్తాయా అని అభిమానులతో పాటు ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. ఈ క్రమంలోనే ఈ మూవీ షూటింగ్‌కి సంబంధించి ఒక అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ ప్రాజెక్ట్ ఈ నెలలోనే పట్టాలెక్కబోతున్నట్లు తెలుస్తుంది. ఫిబ్రవరి రెండో వారం లేదా మూడో వారంలో షూటింగ్ మొదలు కాబోతున్నట్లు సమాచారం. ఈ మేజర్ షెడ్యూల్‌లో ఎన్టీఆర్‌తో పాటు పలువురు అగ్ర తారాలు షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు తెలుస్తుంది. ప్రస్తుతం తారక్ వార్ 2 సినిమా షూటింగ్‌లో బిజీగా ఉన్నాడు. ఈ షూటింగ్ అనంతరం నీల్ ప్రాజెక్ట్ మీదా ఫోకస్ చేయనున్నాడు తారక్.



# అర్జున్ కపూర్ ‘మేరే హస్బెండ్‌కి బీవీ’ ట్రైలర్ రిలీజ్

బాలీవుడ్ నటుడు అర్జున్ కపూర్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా చిత్రం ‘మేరే హస్బెండ్‌కి బీవీ’ రకుల్‌ప్రీత్ సింగ్ భూమి పెడ్నేకర్ కథానాయికలుగా నటిస్తున్నారు. ఈ సినిమాను రకుల్ ప్రీత్ సింగ్ భర్త జాకీ భగ్నానీ నిర్మిస్తున్నాడు. ఫిబ్రవరి 21న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ట్రయాంగిల్ లవ్ స్టోరీగా ఈ సినిమా రాబోతున్నట్లు తెలుస్తుంది. యూట్యూబ్‌లో అలరిస్తున్న ఈ ట్రైలర్‌ను మీరు చూసేయండి.



# ‘తంగలాన్’కి అరుదైన అవకాశం

## అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో విక్రమ్ మూవీ

తమిళ స్టార్ నటుడు విక్రమ్, పా. రంజిత్ కాంబోలో వచ్చిన చిత్రం తంగలాన్ కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ (కేజీఎఫ్)లో జరిగిన వాస్తవ సంఘటనల ఆధారంగా వచ్చిన ఈ చిత్రం గత ఏడాది ఇండిపెండెన్స్ కానుకగా ప్రేక్షకుల ముందుకు వచ్చి సూపర్ హిట్ అందుకుంది. చాలా రోజుల తర్వాత విక్రమ్ హిట్ దక్కడమే కాకుండా.. బాక్సాఫీస్ వద్ద రూ.100 కోట్లకు పైగా వసూళ్లను రాబట్టింది. ఈ చిత్రం ప్రస్తుతం ఓటీటీ నెట్‌ఫ్లిక్స్ వేదికగా స్ట్రీమింగ్ అవుతుంది. అయితే తాజాగా ఈ చిత్రం అరుదైన ఘనతను సాధించింది. తంగలాన్ చిత్రం తాజాగా అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ప్రదర్శితం కాబోతుంది. నెదర్లాండ్స్ వేదికగా జరుగుతున్న రాటర్‌డామ్ అంతర్జాతీయ ఫిల్మ్ ఫెస్టివల్లో ఈ సినిమా డైరెక్టర్ కట్ ప్రదర్శితం కాబోతున్నట్లు దర్శకుడు పా.రంజిత్ ఎక్స్ వేదికగా ప్రకటించాడు.

